మీకు ఆస్థి ఉండి
తగినంత రుణ సదుపాయం
పొందలేక పోతున్నారా?
ఉచిత సలహాలకై
మమ్మల్ని సంప్రదించండి
6303988189



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com


# విశాఖ సమాచారమ్





RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 10 విశాఖపట్నం, 12 అక్టోబరు 2022 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00


## ప్రపంచ భౌగోళిక సదస్సును ఉద్దేశించిన ప్రసంగించిన ప్రధానమంత్రి



**విజయవాడ, (పీఐబీ):** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు న ఒక వీడియో సందేశం మాధ్యమం ద్వారా యునైటెడ్ నేశన్స్ వరల్డ్ జియోస్పేశల్ ఇంటర్ నేశనల్ కాంగ్రెసు ను ఉద్దేశించి ప్రసంగించారు.

అంతర్జాతీయ ప్రతినిధులకు ప్రధాన మంత్రి స్వాగతం చెబుతూ, "మనం కలిసికట్టు గా మన భవిష్యత్తు ను నిర్మించుకొంటున్న క్రమం లో భారతదేశం లోని ప్రజలు ఈ చారిత్రిక సందర్భం లో మీకు ఆతిథేయి గా ఉన్నందుకు సంతోషిస్తున్నారు" అని పేర్కొన్నారు. ఈ సమావేశం హైదరాబాద్ లో జరుగుతున్నందుకు ప్రధాన మంత్రి ప్రసన్నతను వ్యక్తం చేస్తూ, ఈ నగరం తన సంస్కృతి కి, అన్న పానాదులకు, ఆతిథ్యానికి మరియు హై- టెక్ విజన్ కు ప్రసిద్ధి చెందింది అని పేర్కొన్నారు.

ఈ సమావేశానికి ఇతివృత్తం గా తీసుకొన్నటువంటి "జియో ఎనేబ్లింగ్ ది గ్లోబల్ విలేజ్: నో వన్ శుడ్ బి లెఫ్ట్ బిహైండ్' అనే అంశాన్ని భారతదేశం గడిచిన కొన్ని సంవత్సరాలలో చేపట్టిన చర్యల రూపం లో గమనించవచ్చును అని ప్రధాన మంత్రి అన్నారు. "మేం అంత్యోదయ యొక్క దృష్టికోణంతో కృషి చేస్తున్నాం. ఇక్కడ అంత్యోదయ అంటే అభివృద్ధి వరుసలో చిట్ట చివరి స్థానం లో ఉన్న వ్యక్తి ని సైతం మిశన్ మోడ్ లో సశక్తం చేయడం అని అర్థం" అని ఆయన అన్నారు. బ్యాంకింగ్ సదుపాయాని కి ఆవల ఉండిపోయినటువంటి 450 మిలియన్ ప్రజలను బ్యాంకింగ్ సౌకర్యం పరిధి లోకి తీసుకురావడమైంది. ఈ 450 మిలియన్ సంఖ్య అనేది యుఎస్ఎ జనాభా కంటే కూడా అధికం. మరి అంతే కాకుండా 135 మిలియన్ ప్రజల కు బీమా సౌకర్యాన్ని సమకూర్చడం జరిగింది. ఈ 135 మిలియన్ అనే సంఖ్య ఫ్రాన్స్ లోని జనాభా కంటే సుమారు రెండింత లు అని ప్రధాన మంత్రి వివరించారు. పారిశుద్ధ్యం సంబంధిత సదుపాయాల ను 110 మిలియన్ కుటుంబాల కు కల్పించడమైంది మరియు నల్లాల ద్వారా తాగునీటి సరఫరా సౌకర్యాన్ని 60 మిలియన్ కు పైగా కుటుంబాలకు అందించడమైంది. సమాజం లో ఏ ఒక్కరూ తగిన సౌకర్యాల కు నోచుకోకుండా ఉండిపోకూడదని భారతదేశం పాటుపడుతోంది అని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు.

సాంకేతిక విజ్ఞానం మరియు ప్రతిభ.. ఈ రెండు అంశాలు భారతదేశం యొక్క అభివృద్ధి యాత్ర లో కీలక భూమిక ను పోషిస్తున్నాయి. సాంకేతిక విజ్ఞానం తన తో పాటు పరివర్తన ను వెంటబెట్టుకు వస్తుందని ప్రధాన మంత్రి అన్నారు. ఉదాహరణ కు తీసుకొంటే జెఎఎమ్ (జన్ ధన్ ఖాతా, ఆధార్, మొబైల్) త్రయం 800 మిలియన్ ప్రజల కు సంక్షేమ ప్రయోజనాల ను అంతరాయానికి తావు ఉండనటువంటి విధం గా అందించింది. అంతే కాకుండా ప్రపంచంలోకెల్లా అతి భారీ స్థాయి లో ప్రజల కు టీకామందు ను ఇప్పించే కార్యక్రమాని కి ఊతం గా నిలచినటువంటి ఒక టెక్నికల్ ప్లాట్ ఫార్మ్ ను కూడా అందించింది అని ఆయన అన్నారు. "భారతదేశం లో, సాంకేతిక విజ్ఞానం అనేది ఏ వర్గాన్నో వదిలివేయడానికి పనికొచ్చే ఒక సాధనం గా కాక అన్ని వర్గాలను కలుపుకొని పోయేటటువంటి ఒక సాధనం గా ఉంది" అని నరేంద్ర మోదీ అన్నారు.

సమాజం లో అన్ని వర్గాల ను ఉమ్మడి గా కలుపుకొని పోవడం తో పాటు ప్రగతి ని సాధించడానికి జియో స్పేశల్ టెక్నాలజీ ఒక ముఖ్యమైన పాత్ర ను పోషిస్తున్న సంగతి ని ప్రధాన మంత్రి నొక్కి చెప్పారు. స్వామిత్వ మరియు గృహ నిర్మాణం వంటి పథకాల లో సాంకేతిక విజ్ఞానం యొక్క పాత్ర, ఇంకా సంపత్తి యాజమాన్యం మరియు మహిళల స్వశక్తీకరణ వంటి విషయాల లో సిద్ధించిన ఫలితాలు ఐక్య రాజ్య సమితి నిర్దేశించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు (ఎస్ డి జి స్ ) అయినటువంటి పేదరికం మరియు మహిళలు- పురుషుల మధ్య సమానత్వం లపై ప్రత్యక్ష ప్రభావాన్ని ప్రసరింప జేశాయని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు. జియో స్పేశల్ టెక్నాలజీ ద్వారా పీఎమ్ గతిశక్తి మాస్టర్ ప్లాను ను బలోపేతం చేయడం జరుగుతోందని, అది డిజిటల్ ఓశన్ ప్లాట్ ఫార్మ్ కు సమానమైందని ఆయన అన్నారు. భారతదేశాని కి ఇరుగుపొరుగున ఉన్న ప్రాంతాల లో కమ్యూనికేశన్ సౌకర్యం కోసం దక్షిణ ఏశియా ఉపగ్రహాన్ని ఉదాహరణ గా ప్రధాన మంత్రి పేర్కొంటూ, భారతదేశం ఇప్పటికే జియో స్పేశల్ టెక్నాలజీ యొక్క లాభాల ను పంచుకొనే రంగం లో ఒక నిదర్శనాన్ని నెలకొల్పిందన్నారు.

భారతదేశం సాగిస్తున్న ప్రయాణం లో రెండో ప్రధానాంశం గా ఉన్నటువంటి ప్రతిభ యొక్క భూమిక ను గురించి ప్రధాన మంత్రి వివరిస్తూ, "భారతదేశం ఒక యువ దేశం గా ఉంది, భారతదేశం లో నూతన ఆవిష్కరణ ల భావన ప్రబలం గా ఉంది" అని పేర్కొన్నారు. ప్రపంచం లో అగ్రగామి స్టార్ట్- అప్

(మిగతా 2లో)

## పైడిమాంబ సేవలో బొత్స



**విజయనగరం:** శ్రీ పైడితల్లి అమ్మవారిని, రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ కుటుంబ సమేతంగా మంగళవారం దర్శనం చేసుకున్నారు. అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆలయ పూజారులు మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు చేశారు. మంత్రితోపాటు ఆయన సతీమణి, మాజీ ఎంపి బొత్స ఝాన్సీలక్ష్మి, కుమారుడు, కుమార్తె, ఇతర కుటుంబ సభ్యులు ఉన్నారు.

**ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి: బొత్స ఝాన్సీలక్ష్మి**

ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీ పైడితల్లి అమ్మవారి దయతో, ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని మాజీ ఎంపి బొత్స ఝాన్సీలక్ష్మి ఆకాంక్షించారు. మంత్రి బొత్స సత్యనారాయణతో కలిసి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం,

(మిగతా 2లో)

## ములాయం అంత్యక్రియలకు ప్రముఖులు



సోషలిస్ట్ లీడర్ ములాయం సింగ్ యాదవ్ అంత్యక్రియలు ఇవాళ సాయంత్రం (మంగళవారం) సైఫైలో గల ఆయన స్వ స్థలంలో ముగిశాయి. పూలతో అలంకరించిన ట్రక్ మీద నేతాజీ పార్థివదేహం ఊరేగింపు చేశారు. ఆ ట్రక్ మీద కుమారుడు అఖిలేశ్ యాదవ్, ములాయం సోదరుడు శివపాల్ సింగ్ తదితరులు ఉన్నారు.

అనారోగ్యంతో గురుగ్రామ్ లో గల మేదాంత ఆస్పత్రిలో ములాయం సింగ్ యాదవ్ చేరిన సంగతి తెలిసిందే. ఆరోగ్యం విషమించడంతో సోమవారం ఉదయం కన్నుమూశారు. అక్కడినుంచి ఆయన పార్థివదేహం స్వగ్రామానికి తరలించారు. ప్రముఖులు నివాళి అర్పించారు. వేలాది మంది తరలిరావడంతో నేతాజీ అంత్యక్రియల ఊరేగింపు జరిగింది. చివరిసారి చూసేందుకు జనం ఎగబడ్డారు.

(మిగతా 2లో)

## నగర ప్రజలకు ఆహ్లాదకరమైన జీవనాన్ని అందించడమే స్మార్ట్ సిటీ ధ్యేయం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నంలో స్మార్ట్ సిటీ పనులను త్వరితగతిన పూర్తిచేసి నగర ప్రజలకు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన జీవనాన్ని అందించే దిశగా మహా విశాఖ పట్నం నగరపాలక సంస్థ కృషి చేస్తోందని జివిఎంసి కమిషనర్, స్మార్ట్ సిటీ కార్పొరేషన్ సి.ఇ.ఒ. పి. రాజబాబు తెలిపారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మరియు అసెట్స్ మేనేజ్మెంట్ తో వారితో కలిసి జివిఎంసి కమిషనర్ స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా విశాఖపట్నం స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులపై సి.ఇ.ఒ.కు స్మార్ట్ సిటీ అధికారులు పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా వివరించారు. ఈ పవర్ పాయింట్ ప్రెజంటేషన్ లో, స్మార్ట్ సిటీ పనులలో ఎబిడి మరియు సిటీ ఏరియాలో ప్రాజెక్టు పనులు ఏ ఏ దశలో ఉన్నాయని, సీవేజ్ నెట్వర్కు వ్యవస్థ పనులైన ప్యాకేజీ-1 పెందుర్తి, ప్యాకేజీ-2లో గాజువాక, మల్కాపురం పనుల వివరాలను వివరించారు. సిటీస్ ప్రాజెక్టు కింద 40 జివిఎంసి స్కూళ్లను నాడు-నేడు తరహాలో అభివృద్ధి చేయుచున్నామని తెలియజేశారు. అనంతరం, స్మార్ట్ సిటీ సి.ఇ.ఒ. పి రాజాబాబు మాట్లాడుతూ స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ముఖ్యంగా సీవరజ్ నెట్వర్క్ వ్యవస్థ పనులలో ప్యాకేజ్ 1 మరియు 2 యొక్క పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయుటకు కావలిసిన నిధులను జివిఎంసి మరియు జివిఎస్ సిసిఎల్ సంయుక్తంగా సమకూరుస్తుంది అని తెలిపారు. అందుకు సంబంధించిన నిధులు మరియు కావలిసిన సహకారం స్మార్ట్ సిటీ అందిస్తుందని, రాబోయే ప్రతిపాదిత టెండర్లలో కూడా కాంట్రాక్టర్లు పాల్గొనెలాచూడాలని సి.ఇ.ఒ. తెలిపారు. నగర ప్రజలు నగర అభివృద్ధికి కావాల్సిన పనులకు సంబంధించి నూతన ప్రతిపాదనలతో

(మిగతా 2లో)

## ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో విధిగా ఆర్టిఐ యాక్ట్ బోర్డులు ఏర్పాటు చేయాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సమాచార హక్కు చట్టం దరఖాస్తుల పరిశీలన, నిర్దిష్ట గడువులోగా పరిష్కారానికి ప్రతి అధికారి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున పేర్కొన్నారు. మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరం నందు "సమాచార హక్కు చట్టం - 2005" వారోత్సవాలు సందర్భంగా సమాచార హక్కు చట్టం అమలు తీరుపై కలెక్టర్ అధ్యక్షతన వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సమాచార హక్కు చట్టం పక్కాగా అమలు చేయాలని, దరఖాస్తుదారులు కోరిన సమాచారాన్ని ఆర్టీఐ నిబంధనల మేరకు నిర్దిష్ట గడువులోగా అందించాలని సూచించారు. ప్రభుత్వ శాఖల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించేందుకు, ప్రభుత్వ కార్యకలాపాల సమాచారాన్ని ప్రజలకు అందించాలనే లక్ష్యంతో సమాచార హక్కు చట్టం ఏర్పడిందన్నారు. ప్రజాధనంతో చేపడుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి వివరాలను తెలుసుకునే హక్కు ప్రజలకు ఉందని, ఈ విషయాలపై అడిగే సమాచారాన్ని జాప్యం లేకుండా అందించాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సెక్షన్ 4(1బి)లో పొందుపరిచిన 17 అంశాలను తూచా తప్పకుండా అమలు చేయాలన్నారు. ముఖ్యంగా కార్యాలయాల ముందు పౌర సమాచార అధికారి పేరు, అప్పిలేట్ అధికారి పేరు, ఫోన్ నెంబర్లు, అందిస్తున్న సేవలకు సంబంధించిన పూర్తి స్థాయి సమాచారాన్ని తెలుపుతూ సమాచార హక్కు చట్టం బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ప్రతి నెలా మూడో శుక్రవారం సమాచార హక్కు చట్టం దరఖాస్తులపై ప్రభుత్వ కార్యాలయాల్లో సమీక్షా సమావేశం నిర్వహించి సకాలంలో పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఆర్టిఐ దరఖాస్తుదారులు కూడా సమాజ హితం కోసం సమాచార చట్టం వినియోగించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లా

(మిగతా 2లో)

## అన్వేషించినా కానరాని "అన్వేషణ భవనం"

### బందరులో దురాక్రమణకు గురైన పశు వైద్యశాల ప్రాంగణం



**మచిలీపట్నం, (అర్ఎన్ఐ):** కృష్ణా జిల్లా కేంద్రం మచిలీపట్నంలో జిల్లా కోర్టు సెంటర్ సమీపంలోని అన్వేషణ భవనం గతంలో పట్టణానికి ఎంతో ప్రతిష్టాత్మకంగా వుండేది.ఆ నాటి జిల్లా కలెక్టర్ ఏ వి ఎస్ రెడ్డి తీసుకున్న చొరవతో నిర్మించబడి అన్వేషణ భవనం గా పేరు పెట్టిన ఈ భవనం క్రింద అంతస్థులో జిల్లా కేంద్ర పశువుల ఆసుపత్రి,పై అంతస్థులో రోటరీ క్లబ్ హల్ కి కేటాయించారు. రోటరీ హాల్లో ఎప్పుడు రోటరీ సమావేశాలు కాక ఇతర కార్యక్రమాలు జరుగుతూ కళకళలాడుతూ ఉండేది.క్రింద పశువుల వైద్యశాల విభాగం, డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయాలు ఎంతో పరిశుభ్రంగా వుండేది.

అలాంటిది ఆ రోజుల్లో ఇక్కడ పనిచేసిన కొందరు సీనియర్ పత్రికా ప్రతినిధులు అప్పట్లో ప్రతిష్టాత్మకంగా వుండే ఆ అన్వేషణ భవనం ఇప్పుడు మరెంతో అభివృద్ధి చెంది వుంటుందని భావించి చూసేందుకు వెళ్లగా అసలు అది ఎక్కడో దారి ఏటో కూడా తెలియక తికమక పడాల్సి వచ్చింది.కారణం దాని ముందు ఆక్రమించి దుకాణాలు వెలిశాయి,పోనీలే అనుకున్నారో ఏమో చిన్న దారి వదిలారు.కొన్నిసార్లు ఆదారిలో కూడా తోపుడు బళ్ళు పెడతారట.ఎలాగో లోనికి ప్రవేశించిన వారికి అవరణలో పరిశుభ్రత ఏమాత్రం లేని వాతావరణం , అవరణ అంతా గుంటలు, వర్షపు నీరుతో అసలు వెళ్ళటమే కష్టంగా వుంది.

ఈస్తితి తీవ్ర ఆవేదన కల్గించింది అని పాత్రికేయులు పేర్కొన్నారు. కనీసం ఎక్కడెక్కడో సామాజిక కార్యక్రమాలు,వైద్య శిబిరాలు నిర్వహించే రోటరీ క్లబ్ వారు కనీసం తమ భవనానికి ఇలాంటి దుస్థితి వస్తే దాని ముఖం చూడని వారి సేవలు ఎందుకు అని వారు అభిప్రాయం వ్యక్తంచేశారు. వారి స్థాయిలో ఏ అధికారికి చెప్పినా ఆక్రమణలు తొలగిస్తారు, ఇక పశువుల ఆసుపత్రి దుస్థితి మరీ దారుణం.ఈ పట్నంలో పశు సంపద అధికం. అయితే వున్న పశు సంపదకు అవసరమైన స్థాయిలో దీన్ని మరింత అప్ గ్రేడ్ చేసి పశు పెంపకం దారులకు సౌకర్యాలు కల్పించాల్సి వుండగా అసలు వైద్యశాల చెరటమే అతి కష్టంగా మారింది.సమానంగా లేని అవరణ లో గుంటలు,గుంటల్లో వర్షపు నీరు దారుణంగా వుందని అక్కడికి వచ్చిన రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

అసలు ఇక్కడొక పశువుల ఆసుపత్రి వుందని అధికార్లు మరచిపోయారు అన్పించింది.లేదంటే ఇంతటి అపరిశుభ్ర వాతావరణం,పూర్తిగా దారి మూసేసిన దుకాణాలు, ఎత్తు పల్లాలు,పల్లాల్లో నిలిచిన వర్షపు నీరు.ఆ నీటిలో ఆసుపత్రికి చేరటం తీవ్ర అసౌకర్యంగా వుందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.అయితే ఇంత కష్టపడి వచ్చిన తమ పశువులకు ఇక్కడ వున్న

(మిగతా 2లో)

## అదానీ చేతికి పూర్తిగా గంగవరం పోర్టు



ఏపీలోని విశాఖ జిల్లాలో ఉన్న గంగవరం పోర్టును అదానీ గ్రూప్ కు చెందిన అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్ పూర్తిగా స్వాధీనం చేసుకునేందుకు కీలక అనుమతి లభించింది. ఈ మేరకు అహ్మదాబాద్, హైదరాబాద్ లోని జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్స్ అనుమతి మంజూరు చేసాయి. దీంతో ఇన్నాళ్లు ఈ పోర్టును నిర్వహిస్తున్న గంగవరం పోర్టు లిమిటెడ్ నుంచి 58.1 శాతం వాటాలు అదానీ పోర్ట్స్ సంస్థకు బదిలీ అవుతాయి. ఇప్పటికే మిగిలిన షేర్లు బదిలీ చేసుకున్న అదానీ పోర్ట్స్ తాజా బదిలీతో 100 శాతం వాటాదారుగా మారిపోయింది.

అదానీ చేతుల్లోకి గంగవరం పోర్టు ఏపీలోని గంగవరం పోర్టును నిర్వహిస్తున్న గంగవరం పోర్ట్ లిమిటెడ్ సంస్థ నుంచి దీన్ని అదానీ గ్రూప్ స్వాధీనం చేసుకునేందుకు మార్గం సుగమమైంది. అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్ లిమిటెడ్ సంస్థ గంగవరం పోర్ట్ లిమిటెడ్ (జిపిఎల్)లో మిగిలిన 58.1% వాటాను కాంపోజిట్ స్కీమ్ ఆఫ్ అరేంజ్ మెంట్ ద్వారా కొనుగోలు చేయడానికి ఎన్సిఎల్టి అహ్మదాబాద్, ఎన్సిఎల్టి హైదరాబాద్ అనుమతులు మంజూరు చేశాయి. ఈ వాటా కొనుగోలుతో జీపీఎల్.. అదానీ పోర్ట్స్ మరియు స్పెషల్ ఎకనామిక్ జోన్కి వందశాతం అనుబంధంగా మారుతుందని అదానీ గ్రూప్ కంపెనీ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్లో తెలిపింది. డీవీఎస్ రాజు కుటుంబానికిచెందిన గంగవరం పోర్టు లిమిటెడ్ నుంచి గంగవరం పోర్టులో 58.1 శాతం వాటాలను సుమారు ?6,200 కోట్లతో అదానీ పోర్ట్స్ కొనుగోలు చేసింది. అంతకు ముందే వార్బర్గ్ పింకస్ నుండి కంపెనీలో 31.5% వాటాను, ఏపీ ప్రభుత్వం నుంచి మరో 10.4% వాటాను కొనుగోలు చేసింది.

(మిగతా 2లో)

# తెలుగుదేశం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిని కుమారి లక్ష్మికి ఘన విజయం చేకూర్చండి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జరుగుతున్న పట్ట బద్రులశాసనమండలిఎన్నికల్లోతెలుగుదేశం పార్టీ అభ్యర్థిని చిన్ని కుమారి లక్ష్మి అత్యధిక మెజారిటీతో గెలుపొందేందుకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు అకుంటిత దీక్షతో కృషి చేయాలని జిల్లా తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నిమ్మకాయల చినరాజప్ప కోరారు. మంగళవారం స్థానిక రింగ్ రోడ్ లో ఉన్న జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ అభ్యర్థి పరిచయ సమావేశం జరిగింది. అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గం అధ్యక్షుడు బుద్ధ నాగ జగదీశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో చినరాజప్ప ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలుగుదేశం అభ్యర్థి కుమారి లక్ష్మి కార్పొరేటర్ గా చైర్మన్ గా అనేక పదవులు చేసిన అనుభవం గల అభ్యర్థిని అని ఆమె అభ్యర్థిత్వాన్ని పట్టభద్రులు బలపరిచి విజయానికి తోడ్పడాలని కోరారు. ముందుగా తెలుగుదేశం పార్టీ నుండి పట్టభద్రుల నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్సీ ఓటరు నమోదు పై దృష్టి సారించాలని,ఓటర్లను కలిసి తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి విజయం చేకూర్చాలని అభ్యర్థించాలన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అమరావతి భూములు కోల్పోయిన రైతుల పాదయాత్రలకు అడ్డంకులు కల్పించాలని అనేక కుటిల యత్నాలు చేస్తోందని వాటిని పార్టీ శ్రేణులు తిప్పికొట్టాలన్నారు. రైతుల పాదయాత్ర వచ్చే ప్రాంతాల్లో వారికి సంఘటితం ప్రకటించి వారితో పాటు పాదయాత్రలో పాల్గొనాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ అధినేత పార్టీకి నూతన జవసత్వాలు తీసుకువచ్చారని ఈ ఎన్నికల విజయమే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ విజయానికి దోహదపడుతుందన్నారు. పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు సిహెచ్ అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుండి పట్టభద్రుల ఓటర్ల జాబితా సేకరించి ప్రచారం సాగించాలన్నారు. ఓటు లేని వారిని కలిసి వారి చేత దరఖాస్తు చేయించి పట్టభద్రుల ఓటు హక్కు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మంత్రి బండారు సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిలు ప్రగడ నాగేశ్వరరావు భత్తు ల తాతయ్య బాబు, పివిజే కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు లాలం భాస్కరరావు, మాజీ శాసనసభ్యుడు గవిరెడ్డి రామనాయుడు, అనకాపల్లి ఎలమంచిలి చోడవరం పెందుర్తి నియోజకవర్గం వర్గాల పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ఎమ్మెల్సీ అభ్యర్థిని కుమారి లక్ష్మిని శాలువాలతో సత్కరించారు.

పంచాంగం

**బుధవారం 12-10-2022**
**శుభకృత్ నామ సంవత్సరము**
**దక్షిణాయణం శరదృతువు**
**ఆశ్వీయుజ మాసం**

**తిథి : తదియ రా. 02.02**
**నక్షత్రం : భరణి సా. 05.14**
**వర్జ్యం : లేదు**




సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం విశాఖ నగరంలో ఉన్నారు.

సెల్ : 9440537607


## మృత్యువును ఎదురించిన నటశిఖరం.. అమితాబ్



భారతీయ నటశిఖరం అమితాబ్ బచ్చన్ 80 పడిలోకి ప్రవేశించారు. 1942లో ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో అక్టోబర్ 11వ తేదీన జన్మించారు. అమితాబ్‌ను అభిమానులు బిగ్‌బీ, యాంగ్రీ యంగ్ మ్యాన్, బాలీవుడ్ షెహన్‌షా అని ముద్దుగా పిలుచుకొంటారు. 80 పుట్టిన రోజున జరుపుకొంటున్న అమితాబ్ బచ్చన్‌కు చిరంజీవి, ఇతర సినీ ప్రముఖులు విషెస్ అందించారు. బిగ్‌బీ జీవిత విశేషాలు, అరుదైన సంఘటనల్లోకి వెళితే..

జంజీర్ సినిమాతో స్టార్‌గా 1969లో బాలీవుడ్‌లోకి ప్రవేశించిన బిగ్‌బీ వినోద పరిశ్రమలోకి ప్రవేశించారు. సాత్ హిందూస్థాన్ అనే చిత్రం ద్వారా హిందీ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టారు. అప్పటి నుంచి 1974 వరకు ఆయన నటించిన చిత్రాలు ప్రేక్షకాదరణ పొందలేదు. పలు చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఆదరణను సంపాదించుకోలేకోయాయి. 1973లో వచ్చిన జంజీర్ సినిమాతో అమితాబ్ ఓవర్‌నైట్ స్టార్‌గా మారిపోయారు. అక్కడి నుంచి అమితాబ్ వెనుదిరిగి చూసుకోలేకపోయారు.


70వ దశకంలో సూపర్ హిట్లతో అమితాబ్ 70వ దశకంలో నటించిన రొటీ కపడా ఔర్ మకాన్, దీవార్, షోలే, చుప్కేచుప్కే, దో అంజానే, కబీ కబీ, అమర్ అక్బర్ ఆంథోని, త్రిషూల్, డాన్, ముకద్దర్ కా సికంద్దర్, మిస్టర్ నట్వర్ లాల్, సుహాగ్, కాలా పత్తర్, నసీబ్, లావారీస్, సిల్ సిలా, కాలియా, సత్తే పే సత్తే, అంధా కానున్, కూలీ చిత్రాలు ఆయనను సూపర్ స్టార్‌గా చేశాయి.

సూపర్ స్టార్‌గా భారీ విజయాలు బిగ్ బీ హవా 80వ దశకంలోను కొనసాగింది. షరాబీ, ఆఖరీ రాస్తా, షెహన్‌షా, ఇంక్విలాబ్ చిత్రాలు కాసులు పంట పడించాయి. 90వ దశకంలో అగ్నిపత్, హమ్, ఖుదా గవా, బెడీ మియా చోటే మియా, బీవీ నంబర్ 1, మొహబ్బతే, కభీ ఖుషీ, కభీ ఘమ్, భాగ్‌భన్ చిత్రాలు హిట్లు కొట్టాయి. ఇక 2000 తర్వాత కూడా అమితాబ్ హవా కొనసాగింది. బ్లాక్, వీర్ జారా, బంటీ ఔర్ బబ్లీ, చీనీ కమ్, సర్కార్, పికూ, పింక్, సైరా చిత్రాల మంచి ఆదరణ పొందాయి.

కూలీ షూటింగ్‌లో తీవ్ర ప్రమాదం అమితాబ్ బచ్చన్‌కు 1983లో కూలీ షూటింగ్ సమయంలో తీవ్ర ప్రమాదం చోటు చేసుకొన్నది. దాంతో ఆయనకు ముంబైలోని బ్రీచ్ క్యాండీ హాస్పిటల్‌లో చికిత్స అందించారు. అయితే ఆయన ఆ సమయంలో మరణం అంచుల వరకు వెళ్లివచ్చారు. మృత్యువుతో పోరాటం చేసి ఆయన మృత్యుంజయుడిగా మారారు. కూలీ మూవీ తర్వాత మళ్లీ సూపర్ స్టార్‌గా పలు చిత్రాల్లో నటించి ప్రేక్షకులను రంజింప చేస్తున్నారు.

పీకల్లోతు అప్పుల్లో కూరుకపోయి.. అయితే అమితాబ్ ఓ దశలో పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయారు. అమితాబ్ బచ్చన్ కార్పోరేషన్ లిమిటెడ్ స్థాపించి సినీ నిర్మాణంలోకి అడుగపెట్టారు. ఆయన రూపొందించిన చిత్రాలు భారీ నష్టాలకు లోనయ్యాయి. దాంతో ఆయన ఆర్థిక పరిస్థితి దారుణంగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో 2000 సంవత్సరంలో కౌన్ బనేగా కరోడ్ పతితో బుల్లితెర మీద ప్రత్యక్షమయ్యాడు. ఆయన హోస్ట్‌గా నిర్వహించిన ఈ కార్యక్రమం భారీ సక్సెస్ సాధించింది. ఇప్పటికీ కేబీసీ కొనసాగడం గమనార్హం. గత ఐదు దశాబ్దాలుగా సినిమాలు, టెలివిజన్ రంగంలో సూపర్‌స్టార్‌గా అమితాబ్ కొనసాగుతున్నారు.

## అగనంపూడి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందడం అంటే గగనమే...?



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** అగనంపూడి ఏరియా ఆసుపత్రిలో గర్భిణీల పరిస్థితి దుర్భరంగా ఉంది.

ఒక సాధారణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాత్రమే ఇక్కడ సేవలు అందిస్తున్నారని ఆరోపణలు మిన్నంటుతున్నాయి.

వాస్తవానికి అగనంపూడి ఏరియా ఆసుపత్రి విశాఖ నగరంలోని కే జి హెచ్, గోషా ఆస్పత్రి తరువాత రెండో అతిపెద్ద ఆసుపత్రిగా ఉన్నా కూడా ఇక్కడ కనీసం జనరల్ ఫిజీషియన్స్ కూడా సేవలందించడం లేదని రోగులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.

ప్రత్యేకించి నిర్వాసిత గ్రామాల ప్రజలు తో పాటు పారిశ్రామిక వాడలోని అనేక గ్రామాల వారు ఎక్కడ ప్రసవానికి వస్తుంటారు. కానీ వీరు ఎవ్వరికి ఇక్కడ సేవలు అందడం లేదంటూ సమాచారం. అది సాధారణ ప్రసవం అయినా కూడా ఈ ఆసుపత్రికి రాగానే కేజీ హెచ్‌కు లేదా గోషా ఆసుపత్రులకు రిఫర్ చేసేస్తున్నారు. ఇందుకు కారణాలు తెలియడం రాలేదు .ప్రత్యేకించి గైనకాలజిస్టు లేకపోవడం మా..? లేదా ..?ఉన్న కూడా వారు సేవలందించడానికి ఇష్టపడకపోవడం అనేది కొన్ని డాలర్ల ప్రశ్న కనీసం ప్రాథమిక వైద్యం కూడా అందించకుండా ఒక గర్భిణీ రాగానే ఆమెను విశాఖకు తరలించేందుకే ఇక్కడ వైద్యులు ఆసక్తి చూపుతున్నారు. అంతేతప్ప ఎటువంటి వైద్యం అందించడం లేదు. ఇదివరకు ఇటువంటి సమస్యలపై పలు పత్రికల్లో కథనాలు వచ్చినప్పటికీ ఇక్కడ సిబ్బందికి పరిపాటిగా మారిపోయింది. ఇక పోతే కేవలం జలుబు దగ్గు జ్వరం వంటి సాధారణ రోగాలకు మాత్రమే ఇక్కడ వైద్యం అందిస్తున్నారు. అంతకుమించి ఎటువంటి వైద్య సేవలు కావాలన్నా అగనంపూడి ఆసుపత్రికి వెళ్ళనవసరం లేదు ఒకవేళ పొరపడి వెళ్లినా కూడా అక్కడ నుంచి విశాఖపట్నం హుటాహుటిన తరలించడం ఖాయమని బాధితులు ఇచ్చిన సమాచారం. ఈమధ్య వైద్య మంత్రి కి ఈ హాస్పిటల్ పై పలు ఫిర్యాదులు ఇచ్చినట్లు తెలుస్తుంది. ఇన్ని జరుగు తున్నప్పటికీ ఇటు ప్రజాప్రతినిధులు గాని అటు జిల్లా ఉన్నత శాఖ అధికారులు కానీ పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలు దావస్తుందని రోగులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఎప్పటికైనా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఉన్నతాధికారులు ఈ ఆసుపత్రి పై దర్యాప్తు జరిపి తగు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## ఏయూతో సెంటర్ ఫర్ యోగా-వెల్‌నెస్ ఎంఓయూ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయంతో సెంటర్ ఫర్ యోగా,వెల్‌నెస్ అవగాహన ఒప్పందం చేసుకుంది. ఏయూ పాలక మండలి సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో అవగాహన ఒప్పందంపై ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, యోగా సెంటర్ కార్యదర్శి ప్రీతం లూక్స్‌లు సంతకాలు చేశారు. అవగాహన ఒప్పందంలో భాగంగా సెంటర్ ఫర్ యోగా-వెల్‌నెస్ కేంద్రంలో మూడు నెలల సర్టిఫికేట్, ఆరు నెలల డిప్లమా, ఏడాది కాల వ్యవధితో పీజీ డిప్లమా కోర్సులను యోగాలో అందిస్తారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం యోగా విభాగంతో సమన్వయం చేస్తూ ఈ కోర్సులను నిర్వహిస్తారు. కార్యక్రమంలో ఏయూ పాలక మండలి సభ్యులు జేమ్స్ స్టీఫెన్, కేంద్రం నిర్వాహకులు రతన్, పీటర్ తదిరతులు పాల్గొన్నారు.

## వికేంద్రీకరణ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** మౌలిక వసతులు పుష్కలంగా ఉన్న విశాఖపట్నం ప్రాంతాన్ని పరిపాలన రాజధానిగా చేయడం సమన్యసమని రాష్ట్ర శిష్ట కరణం వెల్ఫేర్ మరియు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ అనూష శశిధర్ పట్నాయక్ అన్నారు. మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అధికార వికేంద్రీకరణ నిర్ణయాన్ని సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు తెలిపరిచారు. సహజసిద్ధమైన వనరులు. ప్రత్యేక భౌగోళిక పరిస్థితులు ఉన్న విశాఖనీ పరిపాలన రాజధానిగా తీర్చిదిద్దడం వలన వెనుకబడిన ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు రాష్ట్రమంతా అభివృద్ధిచెందడానికి వీలు పడుతుందని జోష్యం చెప్పారు. లక్షల కోట్లు ఖర్చుపెట్టి అమరావతిని రాజధాని గా నిర్మించడంలో అర్థం లేదని పేర్కొన్నారు. సముద్ర, వాయు, రైలు మరియు రోడ్డు మార్గాల ద్వారా రవాణా సదుపాయాలు మెండుగా ఉన్నందున విశాఖపట్నం పరిపాలన రాజధానిగా శరవేగంగాఅభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందని ఆశ భావం వ్యక్తపరిచారు. అనంతరం

అఖిలభారత శిష్టకరణం సంఘం అధ్యక్షులు కే వెంకటేశ్వర బెనర్జీ మాట్లాడుతూ విశాఖపట్నం ని పరిపాలన రాజధానిగా అభివృద్ధి చేయడానికి ఈ ప్రాంత అభివృద్ధిని ఆకాంక్షించే ప్రతి ఒక్కరూ మద్దతు పలకాలని విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్ట కరణం సంఘం అధ్యక్షులు ఎస్ ఎన్ కే మహంతి, ఆరికి తోట చంద్రమౌళి లు మాట్లాడుతూ గతంలో నిధులన్నీ హైదరాబాద్ అభివృద్ధి కోసం వెచ్చించటం వలన మిగిలిన ప్రాంతాల అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఈ నేపథ్యంలో అధికార వికేంద్రీకరణ లక్ష్యంతో మూడు రాజధానుల ప్రతిపాదనను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహోన్నత లక్ష్యంతో తీసుకువచ్చారని ఈ ఆలోచన కార్యరూపం దాల్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు . అభివృద్ధిని అందరికీ అందించే ఆలోచనతో ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి తీసుకున్న మూడు రాజధానుల నిర్ణయం ముమ్మాటికి స్వాగతిస్తున్నట్లు తెలిపారు. మౌలిక వసతులు, సహజ వనరులు గల విశాఖ ను పరిపాలనా రాజధానిగా అభివృద్ధి చేయడం వలన వెనుకబడిన ఉత్తరాంధ్ర అభివృద్ధి చెంది తద్వారా రాష్ట్రఅభివృద్ధి సాధ్యపడుతుందన్నారు.

## (మొదటి పేజీ తరువాయిలు)

### ప్రపంచ భౌగోళిక సదస్సును ఉద్దేశించిన ప్రసంగించిన ప్రధానమంత్రి

హబ్స్ లో ఒకటి గా భారతదేశం ఉందని, భారతదేశం లో 2021వ సంవత్సరం తరువాతి నుంచి యూనికార్న్ హోదా ను సాధించిన స్టార్ట్- అప్స్ సంఖ్య దాదాపు గా రెండింత లు అయిపోవడం భారతదేశం యువత యొక్క ప్రతిభ కు ప్రమాణం గా ఉందని కూడా ఆయన వివరించారు.

నూతనమైన విషయాన్ని ఆవిష్కరించేటటువంటి స్వేచ్ఛ అనేది అతి ముఖ్యమైన స్వాతంత్ర్యం లలో ఒకటి అని ప్రధాన మంత్రి అన్నారు. మరి దీనిని జియో- స్పేశల్ సెక్టర్ కోసం సునిశ్చితం చేయడమైందని ఆయన అన్నారు. జియో స్పేశల్ డేటా ను సేకరించే, ఆవిష్కరించే, డిజిటలీకరించే మార్గాల ను ప్రస్తుతం ప్రజాస్వామ్యీకరించడమైందని ఆయన అన్నారు. ఈ సంస్కరణలతో పాటు గా డ్రోన్ సెక్టర్ కు ప్రోత్సాహాన్ని ఇవ్వడమైందిబీ అంతేకాక ప్రైవేట్ భాగస్వామ్యాని కి అనువు గా అంతరిక్ష రంగాన్ని తెరవడం తో పాటు భారతదేశం లో 5జి ని ప్రవేశపెట్టడం జరిగింది అని ప్రధాన మంత్రి అన్నారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభిప్రాయం లో, ప్రతి ఒక్కరి ని కలుపుకొని పోవడం లో కోవిడ్ 19 మహమ్మారి మనల ను అప్రమత్తం చేసింది అని చెప్పుకోవచ్చు. ఏదయినా సంకటం తలెత్తిన కాలం లో ఒకరు మరొకరి కి సాయపడడం కోసం అంతర్జాతీయ సముదాయం ఒక సంస్థాగత దృష్టికోణాన్ని అవలంబించవలసిన అవసరం ఉంది అని ఆయన స్పష్టం చేశారు. "ఐక్య రాజ్య సమితి వంటి ప్రపంచ సంస్థ ప్రపంచంలోని ప్రతి రంగం లో వనరుల ను అభివృద్ధి ని వరుస లోని కడపటి వ్యక్తి వరకు తీసుకుపోవడం లో నాయకత్వాన్ని అందించగలుగుతాయి" అని ఆయన అన్నారు. జల వాయు పరివర్తన ను ఎదిరించి పోరాటం జరపడం లో పరామర్శ, డబ్బు సహా అన్ని విధాలైన సహాయం మరియు సాంకేతిక విజ్ఞనం బదలాయింపు అనేవి ముఖ్యం అని ప్రధాన మంత్రి అన్నారు. మన ధరణి ని కాపాడుకోవడానికి సర్వోత్తమ అభ్యాసాల ను పరస్పరం వెల్లడించుకోవచ్చు అంటూ ఆయన సలహా ను ఇచ్చారు.

జియో స్పేశల్ టెక్నాలజీ ఇవ్వజూపే అనంతమయిన సంభావనల ను గురించి ప్రధాన మంత్రి వివరించారు. ఆ సంభావనల లో స్థిర ప్రాతిపదిక న పట్టణ ప్రాంతాల అభివృద్ధి, విపత్తు ల వేళ ల్లో నిర్వహణ మరియు విపత్తు ల తాలూకు ప్రభావాన్ని ఉపశమింపచేయడం, జలవాయు పరివర్తన యొక్క ప్రభావాన్ని గమనించడం, అటవీప్రాంతాల నిర్వహణ, జల నిర్వహణ, ఎడారీకరణ ను నిరోధించడం లతో పాటు గా ఆహార సురక్ష వంటివి భాగం గా ఉన్నాయి. ఆ కోవ కు చెందిన ముఖ్యమైన రంగాల లో ఘటన క్రమాల ను గురించి చర్చించడానికి ఒక వేదికగా ఈ సమావేశం మారగలదన్న ఆకాంక్ష ను ఆయన వ్యక్తం చేశారు.

ప్రధాన మంత్రి తన ప్రసంగం ముగింపు లో ఈ కార్యక్రమం పట్ల తన ఆశాభావాన్ని వెలిబుచ్చుతూ "వరల్డ్ జియో స్పేశల్ ఇండస్ట్రీ తో సంబంధం కలిగివున్న వర్గాలన్నీ ఒక చోటు కు చేరి, విధాన నిర్ణేత లు మరియు విద్య జగతి దిగ్గజాలు ఒకరి తో మరొకరు అరమరిక లు లేకుండా చర్చించుకోవడం చూస్తూ ఉంటే, ఈ సమావేశం గ్లోబల్ విలేజ్ ను ఒక సరికొత్త భవిష్యత్తు లోకి తీసుకుపోవడం లో సాయపడుతుంది అనే నమ్మకం నాకు కలుగుతోంది" అని పేర్కొన్నారు.

### పైడిమాంబ సేవలో బొత్స

ఆమె మీడియాతో మాట్లాడారు. పందిరిరాట నుంచి ఉయ్యాల కంబాల వరకు జరిగే పైడితల్లి అమ్మవారి ఉత్సవాలు జరుగుతాయని, లక్షలాదిమంది తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని, పసుపుకుంకాలు సమర్పించుకుంటారని చెప్పారు. అమ్మవారి చల్లని చూపు వల్ల పంటలు బాగా పండి, ప్రజలంతా సుఖః సంతోషాలతో ఉంటారని అన్నారు. కరోనా లాంటి మహమ్మారి నుంచి కూడా అమ్మవారి దయవల్ల బయటపడ్డామని చెప్పారు. రానున్న రోజుల్లో అమ్మవారి ఉత్సవాలు మరింత వైభవంగా జరగాలని ఆకాంక్షించారు.

### ములాయం అంత్యక్రియలకు ప్రముఖులు

తమ ప్రియతమ నేతకు తుది వీడ్కోలు పలికారు.

వాహనం వెంట నేతాజీ అమర్ రహే నినాదాలు మారుమోగాయి. పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులు,

స్థానికులు, యాదవుల అంతిమ యాత్రలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పలువురు ప్రముఖులు నివాళులు అర్పించారు.

వారిలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, రాజస్థాన్ సీఎం అశోక్ గెహ్లాట్, జార?ండ్ సీఎం హేమంత్ సొరెన్, ఎన్సీపీ చీఫ్ శరద్ పవార్, ఆయన కుమార్తె, ఎంపీ సుప్రియా సూలే, ఏపీ మాజీ సీఎం చంద్ర బాబు నాయుడు, కేశవ్ ప్రసాద్ మౌర్య, జితిన్ ప్రసాద, సురేష్ ఖన్నా, ఆజం ఖాన్, బ్రజేష్ పాఠక్, అబు అజ్మీ, సంజయ్ నిషాద్, మేనకా గాంధీ, ఆమె కుమారుడు వరుణ్ గాంధీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, బాబా రామ్‌దేవ్, నటుడు అభిషేక్ బచ్చన్.. నేతాజీకి తుది వీడ్కోలు పలికారు.

### నగర ప్రజలకు ఆహ్లాదకరమైన జీవనాన్ని అందించడమే స్మార్ట్ సిటీ ధ్యేయం

ముందుకు వచ్చి జివిఎంసి, విశాఖ స్మార్ట్ సిటీకి సహకరించాలని స్మార్ట్ సిటీ సి.ఇ.ఒ. నగర ప్రజలకు పిలుపునిచ్చారు. నగర ప్రజల సామాజిక జీవన ప్రమాణానికి జివిఎంసి నిత్యం సేవలు అందిస్తుంది అని ఆయన తెలిపారు.

ఈ సమీక్షా సమావేశంలో ఎపియుఐఎంఎల్ సి.ఇ.ఒ. నారాయణ రెడ్డి, సిటిఒ శ్రీనివాస్, రీజనల్ హెడ్ సత్యనారాయణ, జివిఎంసి పర్యవేక్షక ఇంజనీరు వినయ్ కుమార్, స్మార్ట్ సిటీ మేనేజర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో విధిగా ఆర్టిఐ యాక్ట్ బోర్డులు ఏర్పాటు చేయాలి

రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ ఆర్టీఐ చట్టాన్ని సరైన మార్గంలో వినియోగించుకుంటే సమాజానికి ఎంతో మేలు చేకూరుతుందన్నారు. గ్రామ,మండల, డివిజన్ స్థాయిలో సమాచార హక్కు చట్టం అమలుపై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఆర్టిఐ దరఖాస్తుదారులు, పౌర సమాచార అధికారులు తెలిపిన సందేహాలను డీఆర్వో నివృత్తి చేశారు. జిల్లాలో సమాచార హక్కు చట్టం అమలు తీరును వివరించారు. ఈ వర్క్ షాప్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ పెందుర్తి మండలం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. అదేవిధంగా వివిధ మండలాల ఎమ్మార్వో లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఏ.ఒ. ఈశ్వరరావు, కలెక్టరేట్ లోని వివిధ సెక్షన్ల అధికారులు, జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### అన్వేషించినా కానరాని "అన్వేషణ భవనం"

వైద్యాధికారితో పాటు అరకొర సిబ్బందితో అంకితభావంతో అధిక సంఖ్యలో వచ్చే పశువులు,పెంపుడు జంతువులకు మంచి వైద్యసేవలు అందిస్తున్నారని,తమ మూగ జీవాల పట్ల వారు చూపే కారుణ్యం కొంత ఉపశమనం కల్గిస్తుంది అని పశు పెంపకము దారులు పేర్కొన్నారు.ప్రతి సోమవారం తమ సమస్యలు తెలుపుకునెందుకు దర్బార్ నిర్వహించే ప్రక్రియలో అనేక శాఖల అధికారులు ప్రజలే వచ్చి సమస్యలు తెల్పుకుంటారని అయాశాఖల అధికార్లు తమశాఖల కార్యాలయాలు తనిఖీలు వదిలేసారు. ఫలితంగా ఎక్కడ ఏమి జరుగుతోందో తెలుసుకునే వీలు లేక పోతోంది.

కాగా రోటరీ కూడా ఎక్కడో శిబిరాలు పెట్టగానే సరికాదు తమ సంస్థ కోసం వున్న రోటరీ భవనం దాని చుట్టూ ఆక్రమణలు తొలగించేందుకు రోటరీ క్లబ్ పాలకవర్గం కృషి చెయ్యాలి.అలాగే ఇక్కడొక జిల్లా కేంద్ర పశు వైద్యశాల వుందన్న సంగతి గుర్తు తెచ్చుకుని పశువైద్య శాఖ ఉన్నత స్థాయి అధికారులు తనిఖీ చేసి దాన్ని అభివృద్ధి చేసి పశు పోషకులకు కనీసం లోనికి వచ్చేందుకు ఆక్రమణలు తొలగించి దారి వేయాల్సిందిగా వారు కోరుతున్నారు.రోటరీ క్లబ్ పాలక సభ్యులు పై అధికార్ల దృష్టికి తీసుకెళ్లి అప్పటి కలెక్టర్ ఏ వి ఎస్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని భవన నిర్మాణం చేయించి,దానికి అన్వేషణ అనే పేరు పెట్టినందుకు అయన ఆశయాన్ని కాపాడాలని ఆనాటి పాత్రికేయులు,ప్రజలు, పశుపోషణ దారులు కోరుతున్నారు.

### అదానీ చేతికి పూర్తిగా గంగవరం పోర్టు

కీలక మైలురాయి అన్న అదానీ పోర్ట్స్ ఏపీలోని గంగవరం పోర్టును స్వాధీనం చేసుకోవడంపై అదానీ పోర్ట్స్ సంతృప్తి వ్యక్తంచేసింది. దేశంలోని అతిపెద్ద రవాణా సంస్థగా తమ స్థానాన్ని సుస్థిరం చేసుకోవడం, తూర్పు, పశ్చిమ తీరాల మధ్య సమానత్వం సాధించడంలో భాగంగా గంగవరం పోర్టును కొనుగోలు చేసినట్లు వెల్లడించింది. దీంతో తమకు ఇదో కీలక మైలురాయి కానుందని అదానీ పోర్ట్స్ వర్గాలు తెలిపాయి. గంగవరం పోర్టుకు ఇప్పటికే అద్భుతమైన రైలు, రోడ్డు కనెక్టివిటీ ఉందని, ఎనిమిది రాష్ట్రాలలో విస్తరించి ఉన్న లోతట్టు ప్రాంతాలకు ఇది వ్యాపార ద్వారం కానుందని అదానీ గ్రూప్ వెల్లడించింది. ఇటీవలే చేరిన హ్యాండ్లింగ్ టెర్మినల్ తో కార్గో వ్యాపారం కూడా వేగంగా వృద్ధి చెందుతుందని అంచనా వేసింది.

ఏపీలో పారిశ్రామికీరణకూ ఊతం గంగవరం పోర్టును అదానీ పోర్ట్ కైవసం చేసుకోవడం వల్ల రాష్ట్రం నుంచి కార్గో రవాణా మరింత వేగవంతం కాబోతోంది. తాజా పరిణామంతో ఈ పోర్టు నుంచి 250 మిలియన్ టన్నుల కార్గో రవాణాకు ఊతం లభించబోతోంది. రాష్ట్రంలో ఇది మూడో అతిపెద్ద నాన్-మేజర్ పోర్టు కూడా. 2059 వరకూ ఏపీ ప్రభుత్వంతో గంగవరం పోర్టుకు రాయితీ ఒప్పందం ఉంది. తూర్పు, దక్షిణ, మధ్య భారతదేశంలోని 8 రాష్ట్రాలలో విస్తరించి ఉన్న లోతట్టు ప్రాంతాలకు గేట్‌వే పోర్ట్‌గా ఉన్న గంగవరం ఓడరేవు, బొగ్గు, ఇనుప ఖనిజం, ఎరువులు, సున్నపురాయి, బాక్సైట్, చక్కెర, అల్యూమినా, ఉక్కుతో సహా వివిధ రకాల పొడి, భారీ వస్తువులను రవాణా చేస్తోంది.

విశాఖ సమాచారమ్

బుధవారం 12-10-2022

## ఉన్నత పదవులలో ఎలాంటివారిని నియమించాలి

ధర్మరాజుకు ఉపదేశం ఇచ్చిన భీష్ముడు

ఉన్నత పదవులలో ఎలాంటివారిని నియమించాలనే అనుమానం వచ్చింది ధర్మరాజుకి. దయచేసి తన సందేహాన్ని నివృత్తి చేయమంటూ భీష్ముడిని కోరాడు.

అప్పుడు భీష్ముడు ఓ కథ ద్వారా ధర్మరాజు సందేహాన్ని నివృత్తి చేశాడు.

ధర్మరాజుకి భీష్ముడు చెప్పిన కథ

పూర్వం అడవిలో ఓ ముని తపస్సు చేసుకునేవాడు. ఓ కుక్క ఎప్పుడూ ఆ ముని వెంటే తిరుగుతూ ఉండేది. తన పట్ల విశ్వాసంగా ఉన్న ఆ కుక్కని చూసిన ముని తనతో పాటే ఉండనిచ్చేవాడు. వీరి అనుబంధం ఇలా కొనసాగుతుండటా ఓరోజు ఆ కుక్క ఓ పులి కంటపడింది. అంతే! ఆ పులి తన పంజా విసురుతూ కుక్కని బలిగొనబోయింది. వెంటనే ఆ కుక్క పరుగుపరుగున పోయి మునీశ్వరుని వెనుక నక్కింది. తనను నమ్ముకున్న కుక్క ఆ పులికంటే బలహీనంగా ఉండటం వల్లే కదా, దానికి ఆపద కలిగింది- అనుకున్నాడు మునీశ్వరుడు. దాంతో ఆ కుక్కను పులిగా మార్చేశాడు. ఆ ఘటనను చూసిన పులి భయపడి గిర్రున వెనక్కి తిరిగి పారిపోయింది. కానీపులిగా మారిన కుక్క జీవితం అక్కడి నుంచి సురక్షితంగా ఉందని చెప్పుకోవడానికి లేదు. ఎందుకంటే మరోసారి దాని మీదకి ఓ ఏనుగు దూసుకువచ్చింది. యథాప్రకారం పులిరూపంలో ఉన్న కుక్కను ఏనుగులా మార్చివేశాడు ఆ మునివర్యుడు. ఇలా ఏ జంతువు దాడి చేసినా తన దగ్గర ఉన్న కుక్కను అంతకంటే బలమైన జంతువుగా మార్చసాగాడు ముని.

అలా బెబ్బులిలా మారిన కుక్క ఇక తన మీద దాడి చేసేంతటి శక్తి మరో జంతువుకి లేదన్న నమ్మకంతో నిర్భయంగా సంచరించసాగింది. కానీ అలా తిరుగుతుండగా దాని మనసులో ఓ ఆలోచన మొదలైంది- 'మునివర్యులు నా మీద జాలిచూపారు కాబట్టి, నన్ను అన్నింటికంటే శక్తిమంతమైన జంతువుగా మార్చారు. అంతవరకు బాగానే ఉంది. కానీ రేపు మరో జంతువు ఏదన్నా మునీంద్రుని శరణువేడితే నా పరిస్థితి ఏంటి? అప్పుడు నాకంటే బలమైన జంతువు ముందు తలవంచాల్సిందే కదా!' అనుకుంది. 'అసలు ఆ మునీశ్వరుని చంపిపారేస్తే, అతను మరో జంతువు మీద జాలి చూపే అవకాశం ఉండదు,' అని పన్నాగం పన్నింది. ''కుక్క తన మనసులో ఇలాంటి దుర్మార్గపు యోచనలు చేస్తూ ఏమీ ఎరగనట్లు ముని ముందరకి వచ్చి కూర్చుంది. కానీ కుక్కను బెబ్బులిగా మార్చినవాడు, దాని మనసులో ఏముందో గ్రహించలేడా! మునీశ్వరుడు ఎప్పుడైతే కుక్క మనసులోని దురాలోచనను పసిగట్టాడో వెంటనే తిరిగి దానిని కుక్కగా మార్చేశాడు! అది మళ్లీ తనపూర్వజీవితంలోకి వచ్చేసింది.

కాబట్టి ధర్మనందనా! దుర్మార్గులకు ఉన్నతపదవులు ఇస్తే వారి బుద్ధి చివరికి ఇలాగే పరిణమిస్తుంది. అందుకే యోగ్యతని అనుసరించి పదవులను అందించాలి. అలాంటి యోగ్యులు తన అనుచరులుగా ఉన్న రాజు ఏ కార్యాన్నయినా సాధించగలడు అని చెప్పాడు భీష్ముడు. అంటే తమకు నచ్చారనో, భారీగా ముట్టచెప్పారనో, ఇంకేవో కారణాలతో అర్హత లేని పదవులు కట్టబెడితే దానివల్ల నష్టమే కానీ ఎలాంటి ప్రయోజనం ఉండదని వివరించాడు భీష్ముడు.

# జిల్లాలో బియ్యం సరఫరా, భోజన పథకం సంతృప్తికరం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో అంగన్వాడి ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు పౌష్టికాహార పథకం సంతృప్తికరంగా అమలవుతుందని ఆహార కమిషన్ చైర్మన్ చిత్తా విజయ ప్రతాప్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన జిల్లాలోని పాయకరావుపేట నాతవరం నర్సీపట్నం అనకాపల్లి మండలాల్లో పర్యటించారు. అంగన్ వాడి కేంద్రాలు, పాఠశాలలో అమలవుతున్న పౌష్టికాహార కార్యక్రమాలను పరిశీలించారు. పౌరసరఫరాల శాఖ గిడ్డంగులను, చౌకధరల దుకాణాలను తనిఖీ చేశారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ డిప్యూటీ డైరెక్టర్ బి. సురేష్ జిల్లా పౌరసంబంధాల అధికారి కె వి ఎస్ ఎన్ ప్రసాద్, సిఎస్‌డిటిలు అప్పలనాయుడు చంద్రరేఖ ఈశ్వరరావు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారులు సాంఘిక సంక్షేమం, వెనుకబడిన తరగతుల సంక్షేమం, గిరిజన సంక్షేమం శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆహార కమిషన్ చైర్మన్ ప్రతాపరెడ్డి జిల్లా పర్యటనలో భాగంగా కలెక్టర్ పటాన్ శెట్టి రవి, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారీలను మర్యాదపూర్వకంగా కలిశారు.

# దివంగత మాజీ మంత్రి గుర్నాథరావు సేవలు చిరస్మరణీయం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాజకీయాలలో అనేక మందికి మార్గదర్శకుడైన మాజీ మంత్రి గుడివాడ గురునాధరావు అందరి మనసుల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొనియాడారు. దివంగత మాజీ మంత్రి గుడివాడ గురునాధరావు 67వ జయంతి వేడుకలు అనకాపల్లి రింగ్ రోడ్డు లో ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగింది. పట్టణ శాఖ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు అధ్యక్షతన జరిగింది. పార్టీ నాయకులు ముందుగా గుర్నాథరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ నాయకులు మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యుడిగా మంత్రిగా అనకాపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషిచేసిన సమర్థత గల నాయకుడు గుర్నాథరావు అని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ వైద్యులు డాక్టర్ జి రామ్మూర్తి, కార్పొరేటర్లు మందపాటి సునీత, జాజుల ప్రసన్నలక్ష్మి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొణతాల మురళీకృష్ణ, జాజుల రమేష్, పాలమరశెట్టి మురళీకృష్ణ, ఆళ్ల నాగేశ్వరరావు, సకలా గోవిందా, నడిశెట్టి మధు, కడిమిశెట్టి సతీష్, గైపూర్ రాజు, కుండల రామకృష్ణ, గుప్తాతదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జానకి రామరాజు డాక్టర్ రామ్మూర్తి పేదలకు వస్త్రాలను పంపిణీ చేశారు.

# ఎన్టీఆర్ మార్కెట్ యార్డును సందర్శించిన బ్రహ్మానంద రెడ్డి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** వ్యవసాయ మార్కెట్ కమిటీ, డాక్టర్ ఎన్టీఆర్ మార్కెట్ యార్డ్ ను సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కో ఆపరేషన్,శాఖ, మార్కెటింగ్ శాఖ సలహాదారుడు బత్తుల బ్రహ్మానంద రెడ్డి సందర్శించారు.వీరిని వ్యవసాయ మార్కెట్ కమిటీ అనకాపల్లి అధ్యక్షురాలు, కమిటీ మెంబర్లు అధికారులు సాదరంగా ఆహ్వానించారు, ఈ మార్కెట్ యార్డ్ నందు బెల్లం క్రయ విక్రయములు , ఈ ఫామ్ మార్కెటింగ్ అమలకు కార్యాలయం తీసుకున్న చర్యలు విపులంగా వివరించారు, ఈ మార్కెట్ యార్డ్ లో అభివృద్ధి చేయుటకు గాను తీసుకున్న చర్యలను అయినా కమిటీ సభ్యులను ఆయన అభినందించారు, అయను మార్కెట్ కమిటీ చైర్మన్ పలకా యశోద రవి ఘనంగా సత్కరించారు.ఈకార్యక్రమంలో. మార్కెటింగ్ శాఖ జెడి పి సుధాకర్, జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్ బి రవి కిరణ్, యాడ్ కార్యదర్శి డి శకుంతల,ఉపాధ్యక్షులు కరక సోమినాయుడు, సభ్యులు నీటి పల్లి లక్ష్మి, మర్రిపల్లి శోభ, బొబ్బిలి శ్యామల, ఈగల నూక రత్నం, దాడితులసి ,లక్ష్మి , బొడ్డు అచ్చి రాజు, పిట్ట అప్పలరాజు, తెరపల్లి నాగ సంతోష్ కుమార్, దాడి కుమార్ రాధాకృష్ణ, ఒమ్మి మోదినాయుడు, విజయ్ కుమారి, గుండా రమేష్ గుప్తా, గొంతిన శివ, వర్తకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్ సిబ్బందికి బట్టలు పంపిణీ చేసిన జోనల్ కమిషనర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక గవరపాలెంలో 80 వార్డు వైసిపి ఇన్చార్జ్ కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కర్ గృహంలో భాస్కర్ తల్లి లక్ష్మీ జ్ఞాపకార్థం, 80 వార్డ్ లో విధులు నిర్వహిస్తున్న శానిటేషన్ సిబ్బందికి బట్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సిబ్బందికి బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కొణతాల వెంకటరమణ, మళ్ళ రాజా, కర్రిశివుడు, కాండ్రేగుల శ్రీరామ్, దాడి ఈశ్వరరావు, పాలిమేర మణి, కోరుబిల్లీ పరమేష్, ఆరుద్ర, డి నర్సింగరావు, కర్రి నారాయణరావు, సూరిశెట్టి శివ, గొల్లవిల్లి చిరంజీవి, అప్పల నాయుడు, కాండ్రేగుల బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్ల ఇంటికి మణిదీపం

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఆడపిల్ల ఇంటికి మణి దీపం సమాజానికి అమూల్యమైన ఆభరణం అని జిల్లా టీబి. వైద్యాధికారి డాక్టర్ సి. కిషోర్ కుమార్ అన్నారు. మంగళవారం ప్రపంచ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జీవీఎంసీ ఉన్నత పాఠశాల లో లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం గూర్చి విద్యార్థినీ విద్యార్థులు అందరికీ అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సమాజంలో స్త్రీ పురుష నిష్పత్తి ని కాపాడవలసిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. లింగ నిర్ధారణ స్కానింగ్ చేయడం చట్ట వ్యతిరేకమని వారికి శిక్ష పడుతుందని తెలిపారు. డిప్యూటీ డెమో ఆర్.ఝాన్సీరాణి లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం గూర్చి వివరించారు. ప్రధానోపాధ్యాయులు బ్రహ్మాజీ మాట్లాడుతూ ఆడపిల్లల పట్ల వివక్ష కూడదని అన్ని రంగాల్లో బాలికలకు మగపిల్లలతో సమానంగా అవకాశం కల్పించాలని చెప్పారు. గర్భస్థ పిండ పరీక్షలు చేసిన వారికి, చేయించిన వాళ్లకి ఐదు సంవత్సరాల జైలు శిక్ష రూ.50 వేల నుండి లక్ష రూపాయల వరకు జరిమానా విధించబడునని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశాఖ హెల్త్ ఎడ్యుకేటర్ ఎన్ వి ఎస్ ప్రసాద్, డి.మంగమ్మ, ఎస్.వి.ఎస్. సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఆహార భద్రత చట్టం 2013 పటిష్టంగా అమలు చేయాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మధ్యాహ్న భోజన పథకం ద్వారా పిల్లలకు అందించే ఆహారంలో పౌష్టిక విలువలు కలిగిన ఆహారం అందించాలని రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ సి.హెచ్.విజయప్రతాప్ రెడ్డి అన్నారు. జాతీయ ఆహార భద్రత చట్టం 2013 అమలు మరియు పర్యవేక్షణ కార్యక్రమంలో భాగంగా కమిషన్ చైర్మన్ మంగళవారం ఉదయం జిల్లాలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎమ్.ఎల్.యస్ గోదాముతో పాటు వివిధ ప్రాథమిక పాఠశాలలు, అంగన్ వాడీ కేంద్రాలు తనిఖీ చేసారు. ముందుగా మర్రి పాలెం వద్ద ఉన్న ఎమ్.ఎల్.యస్. గోదామును తనిఖీ చేశారు. గోదాము లో ఉన్న బియ్యం, పంచదార, కందిపప్పు బస్తాలను పరిశీలించి నిల్వల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కంచరపాలెం మరియు కప్పరాడ లలో ప్రాథమిక పాఠశాలలు సందర్శించారు. విద్యార్థుల హాజరు బుక్ తనిఖీ చేశారు. విద్యార్థుల కోసం పంపిణీ చేస్తున్న భోజన పదార్థాలు పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అదే విదంగా అక్షయ పాత్ర ఫౌండేషన్ సందర్శించారు. అనంతరం ఆర్.పి.పేట, అప్పన్న పాలెం, శ్రీకృష్ణాపురం లలో గల అంగన్వాడీ కేంద్రాలు సందర్శించారు. అక్కడి పిల్లల కోసం అందించే పౌష్టిక ఆహారం గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు గుడ్డు అందుతున్నది లేనిది పిల్లలను అడిగి తెలుసుకున్నారు. వేపగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తనిఖీ చేసి విద్యార్థుల హాజరు బుక్ పరిశీలించారు. అదే విధంగా చినగదిలి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల తనిఖీ చేసి విద్యార్థుల హాజరు బుక్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు, డి.కాంతారావు, జిల్లా విద్యాశాఖాధికారిణి శ్రీమతి చంద్రకళ, డి.ఎస్.ఓ జి.సూర్యప్రకాష్ రావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించాలి... గని శెట్టి



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** పరవాడ: మండలం పారిశు ద్ధ్య కార్మికులకు గ్రీన్ గార్డ్స్ కు గ్రీన్ అంబాసిడర్ బకాయి వేతనాలు చెల్లించాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం ఈవోఆర్డీ పద్మజా కు వినతి పత్రం అందజేశారు. 8 నెలల బకాయి వేతనాలు చెల్లించాలని సబ్బులు నూనె పాదరక్షలు యూనిఫారం ఐడి కార్డ్ ఇవ్వాలని ప్రతినెల వేతనాలు చెల్లించాలని కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. 6వేల జీతంతో ఎలా బతకాలని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు పారిశుధ్య కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ. వి దేముడు. పి చిన్నారావు. రాజు. రమణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు వైకాపా మండల పార్టీ సమావేశం



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** పరవాడ మండలం వైఎస్ఆర్సీపీ మండల పార్టీ సమావేశం బుధవారం ఏర్పాటు చేస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు బొడ్డపు చిన్నారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో పరిపాలనా వికేంద్రీకరణ- మూడు రాజధానులు కు మద్దతు గా పెందుర్తి శాసనసభ్యులు అదీప్ రాజ్ ప్రకటించిన కార్యాచరణ ప్రకారం కార్యక్రమాల నిర్వహణ మరియు రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో మన అభ్యర్థి సీతంరాజు సుధాకర్ కు మద్దతు గా ఓట్ల నమోదు పై చర్చించడం జరుగుతుందని అన్నారు. కావున ఎంపీపీ జడ్పిటిసి సర్పంచులు ఎంపిటీసీలు మాజీ సర్పంచులు నాయకులు ఈ సమావేశానికి తప్పక హాజరు కావాలని కోరారు.

## 80 వ వార్డు కార్పొరేటర్ కార్యాలయాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి దాడి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని గవరపాలెంలో80 వార్డ్ కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కర్ గృహంలో నూతన పార్టీ కార్యాలయాన్ని మంగళవారం మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దాడి వీరభద్రరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మళ్ళ రాజా, కర్రిశివుడు, కాండ్రేగుల శ్రీరామ్, దాడి ఈశ్వరరావు, పాలిమేర మణి, కోరుబిల్లీ పరమేష్, ఆరుద్ర, డి నర్సింగరావు, కర్రి నారాయణరావు, సూరిశెట్టి శివ, గొల్లవిల్లి చిరంజీవి, అప్ప లనాయుడు, కాండ్రేగుల బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి గురునాధరావు జయంతి వేడుకలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మాజీ మంత్రి స్వర్గీయ గుడివాడ గురునాధరావు జయంతి వేడుకలు మంగళవారం మార్కెటింగ్ కమిటీ చైర్ పర్సన్ పలకాయశోద రవి అధ్వర్యంలో స్థానిక అనకాపల్లి ఎన్టీఆర్ హాస్పిటల్ లో ఘనంగా జరిగాయి. ముందుగా గురునాధరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం హాస్పిటల్లో గల బాలింతలకు గర్భిణీలకు పండ్లు మరియు బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కరక సోమనాయుడు,రాష్ట్ర గౌరీ కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శివ, పార్టీ నాయకులు పోలమర్శెట్టి మురళీకృష్ణ, సకల గోవిందరావు గోంతన శివ పిల్ల నరసింహ రాజు,శత గోపం కుమార్, మాధురి నాయుడు ,కోరిబిల్లీ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న వయస్సులో గుండె సమస్యలకు ఇవే కారణం



శరీరంలో గుండె ఎంతో ముఖ్యమైన భాగం. మన బాడీ అంతటికీ గుండె రక్తాన్ని సరఫరా చేస్తుంది. రక్తం ద్వారా ఆయా శరీర భాగాలకు ఆక్సిజన్ అందించడంలో దీని పాత్ర చాలా కీలకమైంది. గుండెలో చిన్న సమస్య ఉన్నా ప్రాణాంతకం అయ్యే ప్రమాదం ఉంది. కొవిడ్ మహమ్మారి తర్వాత గుండె సమస్యలు మరింత ఎక్కువయ్యాయి. ఇంతకు ముందు వయసు పైబడిన వారు మాత్రమే గుండె బబ్బులు, గుండెపోటుకు గురయ్యేవారు. ఇప్పుడు యువతలోనూ గుండెపోటు మరణాలు కేసులు పెరుగుతున్నాయి. ఇటీవల చాలా మంది సెలబ్రిటీలు హార్ట్ ఎటాక్, హార్ట్ ఫెయిల్యూర్ కారణంగా మరణించారు. ఒత్తిడి, ఆహార అలవాట్లు, నిద్రలేమి, శారీరక శ్రమ లేకపోవడం, శ్రమ అధికమైనా.. గుండె సమస్యలకు దారితీస్తుందని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. మనకు ఎంతగానో ఇష్టమైన ఆహారపదార్థాలు, మన హృదయానికి శత్రువని తాజా అధ్యయనంలో తేలింది. మీరు పాస్తా, పేస్ట్రీలు, వైట్ రైస్ తినడానికి ఇష్టపడితే.. మీ గుండె ధమనులు చిన్న వయస్సులోనే పనిచేయడం మానేస్తాయి. దీనిని మెడికల్ భాషలో ప్రీమెచ్యూర్ కరోనరీ ఆర్టరీ డిసీజ్ అని అంటారు.

**ప్రీమెచ్యూర్ కరోనరీ ఆర్టరీ డిసీజ్ అంటే..** చిన్న వయసులోనే గుండె సమస్యలు రావడాన్ని ప్రీమెచ్యూర్ హార్ట్ డిసీజ్ అంటారు. ప్రీమెచ్యూర్ కరోనరీ ఆర్టరీ డిసీజ్ ఈ వర్గంలో వస్తుంది, దీనిని CAD అని కూడా పిలుస్తారు. CAD కారణంగా ధమనులలో (అథెరోస్క్లెరోసిస్) ఫలకం ఏర్పడుతుంది. దీని కారణంగా గుండె కండరాలకు రక్త ప్రసరణ తగ్గుతుంది.

45 కంటే తక్కువ వయస్సు ఉన్న పురుషులు, 55 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న స్త్రీలలో కరోనరీ ధమనుల సంకుచితం వల్ల ప్రీమెచ్యూర్ కరోనరీ ఆర్టరీ డిసీజ్ వస్తుంది.

**అధ్యయనం ఏమి చెబుతోంది..?** కొన్ని రకాల ధాన్యాలు మన గుండె పై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని, మరి కొన్ని గుండె ఆరోగ్యానికి మేలు చేస్తున్నాయని మన ఆహార అలవాట్లపై ఆ అధ్యయనం నిర్వహించారు. శుద్ధి చేసిన ధాన్యాలు గుండె ధమనులను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని ఈ పరిశోధనలో స్పష్టమైంది. అదే సమయంలో, తృణధాన్యాలు CAD ప్రమాదాన్ని తగ్గిస్తాయని తేలింది. ప్రీమెచ్యూర్ కరోనరీ ఆర్టరీ డిసీజ్ పేషెంట్స్, ఆరోగ్యంగా ఉన్న వ్యక్తులు నింపిన ప్రశ్నాపత్రం ఆధారంగా ఇది తేల్చారు. శుద్ధి చేసిన ధాన్యాలు, అధిక మొత్తంలో చక్కెర, నూనె తీసుకుంటే ఆరోగ్యానికి హాని కలుగుతుందని ఇస్ఫాహాన్ యూనివర్శిటీ ఆఫ్ మెడికల్ సైన్స్ పరిశోధకుడు మహ్మద్ అమీన్ ఖాజావి గస్కరీ వివరించారు.

**ఈ ఆహారం మీ గుండెకు శత్రువు..** శుద్ధి చేసిన ధాన్యాలు, శుద్ధి చేసిన పిండి పదార్థాలు, చక్కెర, ఉప్పు ఎక్కువగా ఉండే ఆహారాలు గుండె ఆరోగ్యానికి మంచిది కాదు. ఈ లిస్ట్‌లో వైట్ రైస్, వైట్ బ్రెడ్, మైదా, పాస్తా, నూడుల్స్, బంగాళాదుంప చిప్స్ ఉన్నాయి. మీ గుండె ఆరోగ్యాన్ని రక్షించుకోవాలంటే.. స్వీట్స్, బేగెల్స్, కేకులు, వాఫ్ఫల్స్, పేస్ట్రీలకు దూరంగా ఉండాలి. స్మూతీస్, ఫ్లేవర్డ్ యోగర్ట్, స్పోర్ట్స్ డ్రింక్స్ తక్కువగా తీసుకోవాలి.

**ఇవీ ప్రమాదకరమే..** స్మోకింగ్, హైపర్‌టెన్షన్, అధిక కొలెస్ట్రాల్, డయాబెటిస్ కారణంగానూ PCAD, CAD వచ్చే ప్రమాదం పెరుగుతుంది.

**ఈ ఆహారం మంచిది..** శుద్ధి చేసిన ఆహార పదార్థాలు తీసుకుంటే.. చిన్నవయస్సులోనే గుండె జబ్బుల ప్రమాదం పెరుగుతుంది. మీ డైట్‌లో తృణధాన్యాలు చేర్చుకుంటే.. గుండెను రక్షించుకోవచ్చు. మీ ఆహారంలో బ్రౌన్ రైస్, వోట్స్, బార్లీ, మొక్కజొన్న వంటి ధాన్యాలు చేర్చుకుంటే మంచిది.

# ముఖంలో సన్నని చర్మ రంధ్రాలు అందానికి అవరోధమా?

ప్రతి ఒక్కరూ మృదువైన, మృదువైన మరియు మెరిసే ఛాయను కోరుకుంటారు. అయితే ముఖంపై పెద్ద రంధ్రాలు ఉండటం వల్ల ఎవరికైనా అందం దెబ్బతింటుంది. ఇది చర్మం యొక్క ఆకృతిని మారుస్తుంది. జన్యుపరమైన కారకాలు, కొల్లాజెన్ లేకపోవడం మరియు అధిక సూర్యరశ్మి కారణంగా మీ ముఖంపై పల్లములు ఏర్పడవచ్చు. ఇటువంటి పెద్ద రంధ్రాలు చాలా సాధారణ చర్మ సమస్య.

ఇది ఎక్కువగా జిడ్డు చర్మం ఉన్నవారిలో కనిపిస్తుంది. అధిక సెబమ్, మురికి మరియు బ్యాక్టీరియా చర్మంపై పేరుకుపోవడం వల్ల ముఖ రంధ్రాలు పెద్దవిగా కనిపిస్తాయి. ఈ సమస్యను ఎదుర్కోవడంలో మీకు సహాయపడే అనేక ఉత్పత్తులు మార్కెట్లో ఉన్నప్పటికీ, ఇంటి నివారణలను ఉపయోగించి మీ చర్మాన్ని క్లియర్ చేయడం సాధ్యపడుతుంది. మీ ముఖంపై ఉన్న చర్మాన్ని తొలగించడంలో మీకు సహాయపడే కొన్ని ఇంటి నివారణలు ఇక్కడ ఉన్నాయి.

టమోటా టొమాటోలను గుజ్జులా చేసుకోవాలి. దీన్ని మీ ముఖానికి అప్లై చేసి 10 నుంచి 15 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. చర్మ రంధ్రాలను తగ్గించడానికి మీ ముఖాన్ని గోరువెచ్చని నీటితో తర్వాత చల్లటి నీటితో కడగాలి. మీరు జిడ్డుగల చర్మం కలిగి ఉంటే టొమాటో గుజ్జులో ఓట్స్ జోడించండి. మీ చర్మం పొడిగా ఉంటే, చర్మాన్ని తేమగా మార్చడానికి మీరు పెరుగును జోడించవచ్చు.

నిమ్మకాయ ప్రతి రోజు రాత్రి పడుకునే ముందు అర నిమ్మకాయ రసాన్ని తీసుకుని కాటన్ క్లాత్‌తో ముఖానికి పట్టించాలి. ఈ సహజ మార్గం మీ చర్మ రంధ్రాలను అన్‌లాగ్ చేస్తుంది మరియు మచ్చలను తేలిక చేస్తుంది. మీకు సెన్సిటివ్ స్కిన్ ఉంటే నిమ్మరసాన్ని నీటిలో కలిపి అప్లై చేయండి.

ఓట్స్ మరియు చిక్‌పీస్ చర్మానికి మంచి టోనింగ్ పదార్థాలు. వీటికి కొద్దిగా నిమ్మరసం, రోజ్ వాటర్ మరియు పెరుగు వేసి, ఈ పేస్ట్‌ను చర్మంపై రాయండి. ఈ ప్యాక్ ఆరిపోయాక కడగాలి. ఇది రంధ్రాలను టోన్ చేస్తుంది మరియు పిట్టింగ్ తగ్గిస్తుంది.

గుడ్డు పచ్చసొన గుడ్డులోని పచ్చసొనను కొన్ని చుక్కల నిమ్మరసం కలిపి చర్మంపై అప్లై చేయడం వల్ల చర్మపు రంగు మెరుగుపడుతుంది మరియు రంధ్రాల సైజు తగ్గుతుంది. గుడ్డు పచ్చసొనను ఉపయోగించడం ద్వారా మీరు మీ ముఖంపై పల్లాలను తగ్గించుకోవచ్చు.

పాలు ఐస్ క్యూబ్ మీరు కొంచెం పాలు తీసుకొని ఐస్ క్యూబ్స్ తయారు చేసి మీ ముఖం మీద 2 నిమిషాలు మసాజ్ చేయండి. పాలలో ఉండే లాక్టిక్ యాసిడ్ చర్మ రంధ్రాలను తగ్గించి, చర్మాన్ని కాంతివంతంగా మారుస్తుంది.

తేనె చర్మ రంధ్రాలను అన్‌లాక్ చేయడానికి మరియు చర్మం జిడ్డును తగ్గించడానికి తేనె మంచిది. దీన్ని ఏదైనా ఫేస్‌మాస్క్‌తో అప్లై చేయవచ్చు లేదా కొద్దిగా నిమ్మరసంతో నేరుగా చర్మంపై అప్లై చేయవచ్చు. దీన్ని మీ ముఖంపై మసాజ్ చేసి కొన్ని నిమిషాల పాటు అలాగే ఉంచండి. మీ ముఖాన్ని గోరువెచ్చని నీటితో కడగాలి.

ఎక్స్‌ఫోలియేషన్ ముఖంపై పెద్ద రంధ్రాలను తగ్గించడానికి ఎక్స్‌ఫోలియేషన్ మరొక మార్గం. ధూళి, అదనపు నూనె మరియు చనిపోయిన చర్మ కణాలు రంధ్రాల చుట్టూ నిర్మించబడతాయి మరియు అవి నిజంగా ఉన్నదానికంటే పెద్దవిగా కనిపిస్తాయి. ఎక్స్‌ఫోలియేషన్ ఈ పెద్ద రంధ్రాలను నిర్వహించడానికి సహాయపడుతుంది.

ఆపిల్ సైడర్ వెనిగర్ యాపిల్ సైడర్ వెనిగర్ ప్రకృతి స్కిన్ టోనర్. యాంటీ ఇన్ఫ్లమేటరీ మరియు యాంటీమైక్రోబయల్ లక్షణాలకు ప్రసిద్ధి చెందింది, ఇది మొటిమలను నివారించడంలో సహాయపడుతుంది. ఇది చర్మం యొక్క pH సమతుల్యతను పునరుద్ధరిస్తుంది, పెద్ద రంధ్రాలను తగ్గిస్తుంది మరియు చర్మాన్ని బిగుతుగా చేస్తుంది. ఒక టీస్పూన్ ఆపిల్ సైడర్ వెనిగర్‌ను రెండు టీస్పూన్ల నీటిలో కలపండి. కాటన్ క్లాత్‌ని ముంచి మీ ముఖంపై అప్లై చేయండి. కడిగే ముందు ఐదు నుండి పది నిమిషాలు అలాగే ఉంచండి. అప్పుడు ఎప్పటిలాగే చర్మాన్ని తేమ చేయండి.

షుగర్ స్క్రబ్ చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేయడంలో మరియు రంధ్రాల నుండి అదనపు నూనె మరియు చెత్తను తొలగించడంలో చక్కెర బాగా పనిచేస్తుంది. చక్కెర స్క్రబ్‌ని ఉపయోగించడం వల్ల మీ చర్మ రంధ్రాల పరిమాణాన్ని తగ్గించవచ్చు. నిమ్మకాయను సగానికి కోసి ఒక ముక్క తీసుకుని అందులో చక్కెర వేయాలి. దీన్ని మీ ముఖంపై అప్లై చేయండి. దీన్ని చర్మంపై 15 నిమిషాలు అలాగే ఉంచి, ఆపై నీటితో శుభ్రం చేసుకోండి. మీకు కావాలంటే ఈ స్క్రబ్‌కి కొంచెం ఆలివ్ ఆయిల్ కూడా జోడించవచ్చు.



వంట సోడా బేకింగ్ సోడా మీ చర్మంపై చక్కెర మాదిరిగానే ప్రభావం చూపుతుంది. ఇది చర్మం యొక్క pH స్థాయిని సమతుల్యం చేయడంలో కూడా సహాయపడుతుంది. ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ మరియు యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు మొటిమలు మరియు మొటిమలను తగ్గించడంలో సహాయపడతాయి. రెండు టేబుల్ స్పూన్ల గోరువెచ్చని నీటిలో రెండు టేబుల్ స్పూన్ల బేకింగ్ సోడా వేసి, ఆ మిశ్రమాన్ని వృత్తాకారంలో మసాజ్ చేయడం ద్వారా మీ ముఖంపై అప్లై చేయండి. ఐదు నిమిషాల పాటు అలాగే ఉంచి తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. ఉత్తమ ఫలితాల కోసం వారానికి కనీసం మూడు నుండి నాలుగు సార్లు ఇలా చేయండి.

ముల్తానీ మిట్టి ముల్తానీ మిట్టి జిడ్డు చర్మానికి ఇంటి నివారణగా బాగా ప్రాచుర్యం పొందింది. ఇది చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేస్తుంది మరియు అదనపు నూనెను సులభంగా గ్రహిస్తుంది. ఒక టీస్పూన్ రోజ్ వాటర్‌తో ముల్తానీ మిట్టిని మిక్స్ చేసి, ఈ పేస్ట్‌ను మీ ముఖానికి సమానంగా అప్లై చేయండి. పూర్తిగా పొడిగా ఉండనివ్వండి. వృత్తాకార కదలికలో నీటితో మీ ముఖాన్ని స్క్రబ్ చేయండి. తర్వాత చల్లటి నీటితో ముఖాన్ని శుభ్రంగా కడుక్కోవాలి.

ఇతర మార్గాలు : ఎల్లప్పుడూ ఆయిల్ బేస్డ్ స్కిన్ కేర్ ప్రొడక్ట్ బదులు వాటర్ బేస్ స్కిన్ కేర్ ప్రొడక్ట్ వాడండి. స్కిన్ పిట్‌లను మూసివేయడానికి కోల్డ్ కంప్రెస్‌లు మరియు ఐస్ ప్యాక్‌లు అనువైనవి. తగినంత నీరు త్రాగండి మరియు మీ ఆహారంలో ఫైబర్ పుష్కలంగా చేర్చండి. ఎల్లప్పుడూ సన్‌స్క్రీన్‌ని అప్లై చేయండి. సూర్యరశ్మిని ఎక్కువగా బహిర్గతం చేయడం వల్ల ముఖ రంధ్రాలు విస్తరిస్తాయి.

## డయాబెటిస్‌కు ఆయుర్వేద మెడిసిన్.. మూడు నెలలు వాడితే రిజల్ట్ పక్కా..!



లైఫ్‌స్టైల్ మార్పులు, చెడు ఆహార అలవాట్లు, ఒత్తిడి, శారీరక శ్రమ లేకపోవడం, నిద్రలేమి కారణంగా దీర్ఘకాలిక వ్యాధులు ఎక్కువవుతున్నాయి. వాటిలో డాయాబెటిస్ ఒకటి. షుగర్ పేషెంట్స్ రక్తంలో చక్కెర స్థాయులు కంట్రోల్ ఉంచుకోకపోతే గుండె సమస్యలు, హైపర్‌టెన్షన్, కిడ్నీ సమస్యలు, కంటి ప్రాబ్లమ్స్, నాడీ వ్యవస్థలో లోపం వంటి తీవ్ర ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. డయాబెటిస్‌ను నియంత్రిచడానికి కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ శాస్త్రవేత్తలు 'BGR-34' అనే ఆయుర్వేద ఔషధం కనుగొన్నారు. దీర్ఘకాలికంగా డయాబెటిస్‌తో బాధపడేవారికి, అధిక బరువు సమస్య ఉన్నవారికి ఈ మెడిసిన్ ఎఫెక్టివ్‌గా పనిచేస్తుందని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వైద్యుల బృందం వెల్లడించింది. ఈ ఔషధం జీవక్రియను మెరుగుపరచి అధిక బరువు సమస్యను దూరం చేస్తుందని స్పష్టం చేశారు.

దీనికి మూడేళ్ల సమయం పట్టిందని బృందం వెల్లడించింది. కేవలం BGR-34 మెడిసిన్ వాడితే ప్రభావవంతంగా పనిచేస్తుందా? వేరే అలోపతీ మెడిసిన్స్ కాంబినేషన్‌లోనూ ఎఫెక్టివ్‌గా పనిచేస్తుందా? దాని ప్రభావం ఏ మేరకు ఉంది? అనే అంశాలపై ఈ పరిశోధన జరిగింది. ఈ అధ్యయనం రిజల్ట్స్ చాలా ఆశ్చర్యంగా ఉన్నాయని పరిశోధకులు వెల్లడించారు. కేవలం శరీర బరువు తగ్గించడమే కాకుండా, హార్మోనల్ ప్రొఫైల్‌ను మాడ్యూలేట్ చేసి ఫాస్టింగ్ బ్లడ్ షుగర్‌ను తగ్గించడంలో ప్రభావవంతంగా పని చేస్తుందని గుర్తించారు.

**ట్రైగ్లిజరైడ్ స్థాయిని కూడా తగ్గిస్తుంది..** ఈ ఔషధం హార్మోన్ల ప్రొఫైల్, లిపిడ్ ప్రొఫైల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిని కూడా నియంత్రిస్తుందని అధ్యయనంలో గుర్తించారు. లెప్టిన్ మార్క్‌ను కూడా తగ్గిస్తుంది. ట్రైగ్లిజరైడ్, కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటే ఆరోగ్యానికి మంచిది కాదు. కంట్రోల్ లిపిడ్ ప్రొఫైల్ గుండె జబ్బులను దూరంగా ఉంచుతుంది. అయితే హార్మోన్ల ప్రొఫైల్‌లో ఆటంకాలు నిద్రకు అంతరాయం కలిగిస్తాయి.

**మూడు నెలల్లో కంట్రోల్‌లో ఉంటుంది..** మూడు నెలల్లో రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుందని గుర్తించింది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు డయాబెటిస్ లక్షణాలతో పోరాడతాయని స్పష్టం చేసింది.

ఏ మూలికలతో తయారు చేశారు..

BGR-34 ఆయుర్వేద ఔషధం తయారు చేయడానికి అనేక మూలికలను వినియోగించారు. దీని తయారీలో తిప్పతీగ, విజయ్‌సర్, ధరుహరిదా, మంజిష్ట వంటి మూలికలు వాడారు.

# వైట్ రైస్ బదులుగా రాత్రుళ్లు చపాతీలు తింటున్నారా?



బరువును నియంత్రణలో ఉంచేందుకు, బాడీని ఫిట్‌గా ఉంచుకోవడానికి ఇటీవల చాలామంది రాత్రివేళల్లో వైట్ రైస్‌కు బదులుగా చపాతీలు తింటుంటారు. అయితే బరువును కంట్రోల్‌లో పెట్టుకునేందుకు ఇలా ఉన్నఫలంగా రాత్రి వేళల్లో వైట్ రైస్ మానేయడం మంచిది కాదని డాక్టర్లు అంటున్నారు. డైట్‌లో భాగంగా ఒక పూట మొత్తంగా రైస్ మానేయడం కంటే.. అన్నం తక్కువ తీసుకుని.. ఆ స్థానంలో చపాతీలు తినాలని సూచన.

ఇదిలా ఉంటే.. రాత్రుళ్లు వేడివేడిగా చపాతీలు చేసుకుని తినడం కంటే.. నిల్వ ఉన్న చపాతీలు తింటే ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. అలాగే అప్పటికప్పుడు చేసిన చపాతీల్లో నూనె కంటెంట్ తక్కువగా ఉండేలా చూసుకోవాలని సూచిస్తున్నారు. సాధారణంగా ఎక్కువ సేపు నిల్వ ఉండే ఆహార పదార్థాలలో పోషకాలు అంతమైపోతాయి.

అయితే చపాతీలు, రోటీలు ఎంత ఎక్కువ సేపు నిల్వ ఉంటే ఆరోగ్యానికి అంత మంచిదని డాక్టర్లు తెలిపారు. అందుకే రాత్రిపూట నిల్వ ఉంచిన చపాతీలు తినాలని.. అలా తినడం వల్ల బ్లడ్ ప్రెషర్, అల్సర్స్, గ్యాస్ వంటి కడుపు సంబంధిత రోగాలు దరికి చేరవని వైద్య నిపుణులు అంటున్నారు. మరోవైపు రక్త హీనతతో బాధపడుతున్న వారికి కూడా చపాతీలు తినడం వల్ల ఎంతో ఉపయోగం ఉంటుందట.

# రోజూ మొబైల్ వాడితే.. బ్రెయిన్ ట్యూమర్ వస్తుందా..?

ఈ మధ్యకాలంలో ఫేస్‌బుక్‌లో ఒక పోస్ట్ వైరల్ అవుతుంది. రోజు సెల్‌ఫోన్ వాడితే.. బ్రెయిన్ ట్యూమర్ వచ్చే రిస్క్ 40 పెరుగుతుందని ఓ పోస్ట్ పెట్టారు. యాంటీ- రేడియేషన్ గ్యాడ్జెట్స్ అమ్మే ఈఎంఎఫ్ ప్రొటెక్షన్ సంస్థ ఈ పోస్ట్ క్రియేట్ చేసింది.. ఆ పోస్ట్‌ను సమర్థిస్తూ.. పేస్‌బుక్‌లో మరికొన్ని పోస్టులు కూడా పెడుతున్నారు. అసలు ఈ పోస్ట్‌లో ఎంత నిజం ఉంది. ఫోన్లు వాడితే.. నిజంగా బ్రెయిన్ ట్యూమర్ వస్తుందా అనే విషయాన్ని ఈ స్టోరీలో తెలుసుకుందాం.

**బ్రెయిన్ ట్యూమర్ అంటే ఏమిటి..?**

ట్యూమర్ అంటే.. నియంత్రణ లేకుండా, అసాధారణంగా కణాలు పెరిగిపోవటం. ఇవన్నీ ఒక ముద్దలా తయారవుతుతాయి. సాధారణంగా మన శరీరంలో కణాలు ఒక దశకు వచ్చాక చనిపోతాయి. వీటిని భర్తీ చేయడానికి, కొత్త కణాలు పుడతాయి. కొన్నిసార్లు ఈ ప్రక్రియ దెబ్బతింటుంది. పాత, దెబ్బతిన్న సెల్స్ మరణించకపోయినా వాటి స్థానంలో కొత్త కణాలు పుట్టుకొస్తుంటాయి. ఇవే ఒకదగ్గర పోగుపడుతూ చివరికి ట్యూమర్‌లా మారతాయి. బ్రెయిన్‌లోనూ ట్యూమర్ రావచ్చు. దీన్నే బ్రెయిన్ ట్యూమర్ అంటారు. మెదడు కణితులు అక్కడే పుట్టుకురావొచ్చు (ప్రైమరీ). కొన్ని కణితులు ఇతర అవయవాల నుంచి వచ్చి మెదడులో ప్రవేశించవచ్చు (సెకండరీ). వీటినే బ్రెయిన్ మెటాస్టాటిస్ ట్యూమర్లనీ అంటారు. బ్రెయిన్ ట్యూమర్ ఉంటే తలనొప్పితో పాటు వాంతులూ వస్తాయి. వికారం అధికంగా ఉంటుంది. ఫిట్స్, కాళ్లు, చేతులు బలహీనంగా ఉండటం, చూపు మందగించడంతో పాటు వినికిడి సమస్య కూడా ఏర్పడుతుంది.



**సెల్ ఫోన్ రేడియేషన్, బ్రెయిన్ ట్యూమర్‌కు లింక్ ఉందా..?**

దీనికి కచ్చితమైన ఆధారాలు లేవు. సెల్‌ఫోన్ రేడియేషన్ బహుశా క్యాన్సర్ కారకం అని2011లో ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ రీసెర్చ్ ఆన్ క్యాన్సర్ వెల్లడించింది. బ్రెయిన్ క్యాన్సర్, సెల్ ఫోన్ వాడకంపై పరిశోధనలు చేయడానికి ఎన్నో సవాళ్లు ఉన్నాయని వర్కింగ్ గ్రూప్ శాస్త్రవేత్తలూ అంటున్నారు. సెల్ ఫోన్ వాడకం, బ్రెయిన్ ట్యూమర్ మధ్య సంబంధం ఉందా, లేదా అనే విషయాన్ని తెలుసుకోవడానికి ఎన్నో అధ్యయనాలు జరిగాయి. వీటిలో ముఖ్యంగా చెప్పుకోవాల్సింది.. డానిష్ రీసెర్చ్, కోహెూర్ట్ స్టడీ, మిలియన్ ఉమెన్స్ స్టడీ, ఇంటర్‌ఫోన్ స్టడీస్ గురించి. ఈ అధ్యయనాలలో సెల్ ఫోన్ రేడియేషన్.. బ్రెయిన్ ట్యూమర్‌కు కారణం అవుతాయని ఎలాంటి ఆధారాలు చూపలేకపోయాయి.

సెల్ ఫోన్ రేడియేషన్ మన ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతాయని ఎలాంటి ఆధారాలు చూపలేదు. కొత్తగా గుర్తించిన ఆరోగ్య ప్రమాదాలపై యూరోపియన్ కమీషన్ 2015 నియమించిన శాస్త్రీయ కమిటీ కూడా రేడియోఫ్రీక్వెన్సీ ఎలక్ట్రోమాగ్నెటిక్ రేడియేషన్‌కు ఎఫెక్ట్ అయితే.. బ్రెయిన్ ట్యూమర్ రిస్క్ పెరగదని స్పష్టం చేసింది. సెల్‌ఫోన్ వాడితే.. బ్రెయిన్ ట్యూమర్ రిస్క్ పెరుగుతుందని ఎలాంటి ఆధారాలు లేవని వెల్లడిస్తున్నారు.

## ఏం తింటున్నామని కాదు..ఎలా తింటున్నామన్నదే ముఖ్యం



బరువు పెరగడం వల్ల ఇబ్బంది పడే వారు ప్రతి ఒక్క గింజను లెక్కించి తింటారు. ప్రజలు బరువు తగ్గడం పట్ల చాలా నిమగ్నమై ఉంటారు. వారు ప్రతి ఒక్క బైట్‌లోని క్యాలరీల సంఖ్యను లెక్కిస్తూనే ఉంటారు. ఆహారంలో తక్కువ కేలరీలు తీసుకోవడం వల్ల బరువు తగ్గడం ప్రభావవంతంగా ఉంటుందనేది నిజం, కానీ మీరు తినడం, త్రాగడం మానేయాలని దీని అర్థం కాదు. పోషకాహార నిపుణుడు భక్తి కపూర్ ఇన్‌స్టాగ్రామ్‌లో బరువు పెరగడానికి కేలరీలు కారణమని రాశారు. తక్కువ కేలరీల తీసుకోవడం పరిస్థితిని మరింత క్లిష్టతరం చేస్తుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, వివిధ ఆహారాల వినియోగం ఆకలి, హార్మోన్లపై వేర్వేరు ప్రభావాలను కలిగి ఉంటుంది. అన్ని ఆహారాలలో ఒకే కేలరీలు ఉండవు. నిజం చెప్పాలంటే మీరు కూడా కేలరీలను లెక్కించే బదులు, బరువు తగ్గడానికి కొన్ని ప్రత్యేక పద్ధతులను అనుసరించవచ్చు.

కేలరీలను లెక్కించకుండా కొన్ని సులభమైన పద్ధతులను అనుసరించడం ద్వారా మీరు బరువును తగ్గించుకోవచ్చు. ఈ పద్ధతులు హార్మోన్లను ఆప్టిమైజ్ చేస్తాయి, ఆకలిని అణచివేస్తాయి. జీవక్రియను పెంచుతాయి. నిపుణులు మీరు మీ కేలరీలను పిచ్చిగా పర్యవేక్షించాల్సిన అవసరం లేని మూడు మార్గాలను సూచిస్తున్నారు.

**ప్లేట్‌ను ఇలా సిద్ధం చేయండి:** మీరు బరువును నియంత్రించాలనుకుంటే, ప్లేట్‌లో పూర్తి పోషకాలను చేర్చుకోండి. ప్లేట్‌లో ఒక సర్వింగ్ ప్రొటీన్, ఒక సర్వింగ్ పిండి పదార్థాలు, ఒక సర్వింగ్ కూరగాయలు, తక్కువ ఫ్యాట్ ఉన్న ఆహారంను సిద్ధం చేసుకోండి. ప్లేట్‌లో ఈ పోషకాలన్నీ తింటూ.. మంచి ఆహారం తీసుకుంటే మీ బరువు అదుపులో ఉంటుంది.

**నెమ్మదిగా తినండి.. కడుపు నిండిన వెంటనే ఆపివేయండి:** నిపుణుల అభిప్రాయం ప్రకారం, బరువు తగ్గాలనుకునే వారు ఆహారాన్ని కనీసం 10 సార్లు నమిలి తినాలి. ప్లేట్ నిండుగా ఉంది కాబట్టి మీరు తినాలి అని ఆలోచించడం మానేయండి. కడుపు నిండిన తర్వాత కూడా ఎక్కువ తింటే స్థూలకాయం పెరుగుతుంది.

**సాధారణ మార్పులు చేయండి, బరువు నియంత్రణలో ఉంటుంది:** మీ ఆహారంలో కొన్ని సాధారణ మార్పులు చేయడం ద్వారా, మీరు మీ బరువును సులభంగా నియంత్రించవచ్చు. నిపుణులు సాధారణంగా తీసుకునే కొన్ని ఆహారాలను తక్కువ కేలరీల ఆహారాలుగా మార్చాలని సూచిస్తున్నారు. మీరు చిన్న సేర్విన్గ్స్లో ఆహారాన్ని తీసుకుంటారు.

# ఊరు ఊరంతా జగన్ వెంటే



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కొత్తపెంట గ్రామ సచివాలయం పరిధిలో రెండవ రోజు ములకలాపల్లి గ్రామంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని నాడు-నేడు ద్వారా 18.67 లక్షలతో అభివృద్ధి చేసిన పనులు ప్రారంభోత్సవం చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ & గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు బూడి ముత్యాల నాయుడు. గ్రామంలో 12 బోర్లు నిర్మాణం తాను జెడ్పీటీసీ గా ఉన్నపుడే ఏర్పాటు చేశానని, ప్రజలు అవసరాలు వారి కంటే ముందే తనకు తెలుసు కాబట్టే నన్ను ప్రజలు ఈ స్థాయిలో ఉంచారని మంత్రి అన్నారు. మరింతగా అదనపు అభివృద్ధి పనుల నిమిత్తం 20 లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నామని ముత్యాలనాయుడు అన్నారు.

వైసీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అమలు తీరుపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు, జెడ్పీటీసీ కర్రి సత్యం, మండల పార్టీ అధ్యక్షుడు బూరె బాబూరావు, మండల, గ్రామ స్థాయి అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# విశాఖ నుంచి పరిపాలన అదిగో పులి కథలా ఉంది



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వచ్చే విద్యా సంవత్సరం నుంచి విశాఖ నుంచి పరిపాలన మొదలవుతుందని విశాఖకు వచ్చేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని అమర్నాథ్ మాట్లాడారని దసరాకు విశాఖ దీపావళికి విశాఖ ఉగాదికి విశాఖ వచ్చే విద్యా సంవత్సరం నుండి విశాఖ అంటూ నాన్న పులి కథ అమర్నాథ్ చెప్తున్నారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు అమర్నాథ్ పై విరుచుకుపడ్డారు. ఒక రాజధాని కట్టలేని వారు మూడు రాజధానులు ఏర్పాటు చేయలేరు ఉన్న పుణ్యకాలం దగ్గర పడుతున్న మంత్రి అమర్నాథ్ రోజుకు ఒక పిట్ట కథ చెబుతున్నారని మూడు పేరట ప్రాంతీయ విభేదాలు రెచ్చగొడుతున్నారని రాష్ట్రానికి మంత్రులుగా కాకుండా ఉత్తరాంధ్ర కే మంత్రులు లాగా ప్రవర్తిస్తున్నారని వెంకటరావు మండిపడ్డారు. అమరావతి నినాదం బలంగా వినపడినప్పుడల్లా రివాజీగా మారిందని వెంకటరావు అన్నారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం ప్రభుత్వమే మూడు రాజధానుల బిల్లును వెనక్కు తీసుకుందని అమరావతి రైతులు వేసిన పిటిషన్ పై హైకోర్టు సుదీర్ఘమైన విచారణ జరిపి తీర్పునిచ్చిందని ఈ తీర్పు ప్రకారం సి ఆర్ డి ఏ తో రైతులు చేసుకున్న ఒప్పందాన్ని రాష్ట్ర ప్రభుత్వం తప్పనిసరిగా అమలు చేసి తీరాలని వాస్తవ పరిస్థితి ఉన్నప్పటికీ వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలనుండి ప్రజలను ప్రక్క తోవ పట్టించడానికి విశాఖకు పరిపాలన రాజధాని పేరుతో ఉత్తరాంధ్రలో జరగవలసిన అభివృద్ధిని గాలికి వదిలేసి విశాఖపట్నంలో ఉన్న ప్రభుత్వ ఆస్తులను బ్యాంకులకు తాకట్టు పెట్టడం గంగవరం పోర్టు ప్రభుత్వ వాటాను అమ్మి వేయడం విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరణ చేయడానికి సహకరించడం ఇంతకుమించి విశాఖ కు గాని ఉత్తరాంధ్రగాన్ని చేసిన ప్రయోజనాలు ఏమి కనపడలేదని ఉంటే మంత్రులు బహిరంగ ప్రకటన చేయాలని వెంకటరావు సవాల్ విసిరారు.

# గృహ లబ్ధిదారులకు ఇసుక ఉచితం


పాడేరు, (విశాఖ సమాచారమ్): జిల్లాలో గృహ లబ్ధిదారులు అందరూ ఇసుకను ఉచితంగా తీసుకోవచ్చని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహ నిర్మాణాలలో భాగంగా జిల్లాలో 14,613 గృహాలు మంజూరు చేయడం జరిగిందని, గృహ నిర్మాణ శాఖ పర్యవేక్షణలో లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకునేందుకు వారికి దగ్గరలో ఉన్న వాగు, వంక, సెలయేరు, గెడ్డ, పెద్ద కాలువ లాంటి మూడవ స్థాయి నీటి ప్రవాహాల నుండి ఇసుకను ఉచితంగా తీసుకోవచ్చని కలెక్టర్ వివరించారు. ఇసుక రవాణాకు ట్రాక్టర్, ట్రాలీ, తోపుడు బండి, ఎడ్లబండి వినియోగించవచ్చని, అయితే ఇసుక రవాణా సమయంలో గృహ మంజూరు పత్రం తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని సూచించారు. లబ్ధిదారుల ఇసుక రవాణాకు స్థానిక రెవెన్యూ, పోలీస్, పంచాయతీ, గ్రామ సచివాలయం, మైనింగ్ శాఖల అధికారులు సిబ్బంది ఎటువంటి అభ్యంతరాలు విధించ రాదని ఆదేశిస్తూ సంబంధిత అధికారులకు కలెక్టర్ సర్క్యులర్ ఆదేశాలు జారీ చేశారు.

# కమాండ్ కంట్రోల్ సెంటర్ ను సందర్శించిన నగర పోలీస్ కమిషనర్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహా విశాఖపట్నం నగరపాలక సంస్థలో ఉన్న కమాండ్ కంట్రోల్ సెంటర్ను (సి.ఓ.సి.) నగర పోలీసు కమిషనర్ సిహెచ్. శ్రీకాంత్, జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు తో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా నగరంలో ఎన్ని సిసి కెమెరాలు కమాండ్ కంట్రోల్ ద్వారా ఏర్పాటు చేయబడినవి, అన్నీ పనిచేస్తున్నాయా లేదా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. జివిఎంసి సిఓసి సెంటర్ లో ట్రాఫిక్ సిగ్నల్స్ తో అనుసంధానం ఎలా చేయాలి అని అడిగి తెలుసుకున్నారు. దానివల్ల ట్రాఫిక్ అంతరాయం కలిగే ప్రదేశాలు సులువుగా గుర్తించి, సంబంధిత ట్రాఫిక్ పోలీస్ సెంటర్ కి తెలియజేసి, ట్రాఫిక్ ను త్వరితగతిన క్లియర్ చేయవచ్చని కమిషనర్ నకు పోలీసు కమిషనర్ తెలిపారు. తద్వారా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వెనువెంటనే చర్యలు తీసుకొనుటకు ఎంతో ఉపయోగ పడుతందని కమిషనర్ కు తెలియజేశారు. జివిఎంసి కమిషనర్ స్పందిస్తూ నగర బద్రతా దృష్ట్యా కమాండ్ కంట్రోల్ సెంటర్ కు ట్రాఫిక్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ను అనుసంధానం చేయుటకు చర్యలు చేపడతామని తెలిపారు.

# ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం



కాకినాడ, (విశాఖ సమాచారమ్): కాకినాడ క్లబ్ ప్రెసిడెంట్ అలైయ్ ఎం .డి సుభద్ర అధ్యక్షతన ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సంవం సందర్భముగా డైరీ ఫామ్ సెంటర్ దుమ్ములపేట 10వ వార్డ్ నందు మానసిక ఆరోగ్యము గురించి మరియు దానివలన కలిగే దుష్పరిణామాలు గురించి అందరిలో చైతన్య పరచడమైనది. ఈ కార్యక్రమములో ముఖ్య అతిధి గా లి106 వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ 2 అలై వి . శ్రీనివాసరావులి మాట్లాడుతూ అక్టోబర్ 10న ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భముగా మనకున్న తీవ్ర ఒత్తళ్ళను తగ్గించుకుని ప్రశాంతంగా హాయ్ గా ఆనందంగా నవ్వుతూ అందరితోనూ మంచి మనసుతో జీవిస్తే ఎటువంటి మానసిక ఒత్తిళ్లకు బీపీ, షుగర్ మనకు దరిచేరవు అని అందరూ మంచి ఆరోగ్యముగా హాయిగా జీవించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమం లో క్లబ్ సెక్రెటరీ గణేష్ ప్రసన్న కుమార్ ఇతర సభ్యులు పాల్గొనడమైనది.

# శ్రీవారికి, అమ్మవారికి సహస్ర పుండరీక (తామర) పుష్పార్చన



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి శ్రీ ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో స్వామివారికి ప్రధమ దివ్య తిరు పవిత్రోత్సవాల లో భాగంగా మూడవ రోజు ఉదయం శ్రీవారికి, అమ్మవారికి సహస్ర పుండరీక (తామర) పుష్పార్చన విశేషముగా జరిగినది. అనంతరం తీర్థగోష్ఠి, అన్న కూటోత్సవం, సాయంత్రం మహా పూర్ణాహుతి , కుంభప్రోక్షణ, పవిత్ర విసర్జనం, శాంతి కల్యాణం, ఋత్విక్ సన్మానం, మహాదాశీర్వచనం, మంగళాశాసనం, తీర్థ ప్రసాద గోష్ఠి,ఉత్సవ సమాప్తి, ఈ కార్యక్రమం శ్రీ ముప్పిరాల అనంతాచార్యుల వారి ఆధ్వర్యంలో జరిగినది.

ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టీస్ కలిగొట్ల శ్రీరామ్, కె. ఎస్. ఎన్.మూర్తి (బాబ్జి), కె. వి భానోజిరావు, కె. శ్రీనివాసరావు, కె చంద్రశేఖర్, వి. తాతాజీ, ఆలయ అర్చకులు పురాణం శేషాచార్యులు, మనోజ్, రాంబాబు ,కుటుంబ సభ్యులు, ట్రస్ట్ సభ్యులు మరియు అశేష భక్త జనులు పాల్గొన్నారు.

# పెద్ద సంఖ్యలో అమ్మవారి దర్శనాలు-కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షించిన కలెక్టర్



విజయనగరం: పైడితల్లి సిరిమానో త్సవం సందర్భంగా మంగళవారం పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్ర మంత్రులు బొత్స సత్యనారాయణ,బూడి ముత్యాల నాయుడు, కొట్టు సత్యనారాయణ , స్పీకర్ తమ్మినేని సీతారాం, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్ర శేఖర్, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాస రావు, నగర మేయర్ విజయలక్ష్మి , శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు అమ్మవారిని దర్శించుకున్నారు. జిల్లా కలెక్టర్ స్వయంగా హాజరై ప్రజాప్రతినిధుల దర్శనాలను చేయించారు. ఉదయం నుండి గుడి వద్దనే ఉంటూ దర్శనాలను క్రమబద్ధంగా జరిగేలా ఎప్పటికప్పుడు తగు సూచనలు జారీ చేశారు.

అనంతరం సిరిమాను ఏర్పాట్లను ఎస్.పి దీపిక తో కలసి కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షించారు. తొలుత జిల్లా కలెక్టర్ దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు.

అమ్మవారి దర్శనం అనంతరం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల మీడియా తో మాట్లాడుతూ గతంలో ఎన్నడూ జరగనంత ఘనంగా ఈ ఏడాది ఉత్సవాలు, పండగ జరిగిందని అన్నారు. గతం కంటే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని, ఏ ఒక్కరికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు గావించడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పేదల కోసం ఎంతో కష్టపడుతున్నారని, అమ్మవారి కృప ఆయన పై ఉండాలని వేసుకోవడం జరిగిందని అన్నారు.

# పరిజ్ఞానం నైపుణ్యం మెరుగుపరిచేందుకు పిఆర్ ఉద్యోగులకు అన్ని మండలాల ఎంపీడీఓ, ఏఓలకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం



కాకినాడ, (విశాఖ సమాచారమ్): ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి పంచాయతీరాజ్ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు శాఖా పరమైన విధులలో మరింత నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు తెలిపారు. మంగళవారం ఉదయం కాకినాడ జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయంలో పీఆర్ ఉద్యోగులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు.. జెడ్పీ సీఈవో ఎన్.వి.వి. సత్యనారాయణ ఇతర అధికారులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ వేణుగోపాలరావు మాట్లాడుతూ జిల్లాల పునర్విభజనలో భాగంగా కొత్త జిల్లాలు ఏర్పాటు, ఉద్యోగుల బదిలీలు, కారుణ్య నియామకం కింద నూతనంగా విధులలో చేరిన పీఆర్ ఉద్యోగులు శాఖా పరమైన పరిజ్ఞానం, నైపుణ్యం మెరుగుపరిచేందుకు అన్ని మండలాల ఎంపీడీవో, ఏఓలకు ఒక రోజు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా మండల స్థాయిలో విధులు నిర్వహిస్తున్న ఎంపీడీవోలు, పరిపాలన అధికారులు.. కిందిస్థాయి సిబ్బందికి రోజువారి ప్రభుత్వ కార్యకలాపాలు నిర్వాణ, ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవడం, సమాచార హక్కు చట్టం సమర్థవంతంగా అమలు, కోర్టు కేసులలో కౌంటర్ ఫైల్ చేయడం, మండల ప్రజా పరిషత్తు, జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయాలకు వచ్చే ప్రజాప్రతినిధులు, వివిధ సమస్యల నిమిత్తం కార్యాలయాలకు వచ్చే ప్రజలతో మంచి పౌర సంబంధాల నెలకొల్పడం వంటి అంశాలపై అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం రాష్ట్రం మొత్తం మీద ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోనే మొదటిసారిగా చేపట్టటం జరిగిందని శిక్షణ కార్యక్రమాన్ని అధికారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పీఆర్ ఉద్యోగులకు మాస్టర్ ట్రైనర్ బోధించే అన్ని అంశాలను క్షుణ్ణంగా అవగాహన చేసుకొని తమ రోజువారి విధుల్లో అమలు చేసే విధంగా కృషి చేయాలని చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో ఎ.రమణా రెడ్డి, ట్రైనర్ మల్లిఖార్జునరావు ఎంపీడీవోలు, ఏఓలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ డిమాండ్ అనుగుణంగా నైపుణ్య అభివృద్ధి



కాకినాడ, (విశాఖ సమాచారమ్): ప్రస్తుత మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా నైపుణ్య అభివృద్ధి కోర్సులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కోర్టుహాల్‌లో కలెక్టర్ కృతికా శుక్లా అధ్యక్షతన జిల్లా నైపుణ్య అభివృద్ధి కమిటీ (డీఎస్‌డీసీ) సమావేశం జరిగింది. ప్రస్తుతం జిల్లాలో నిర్వహిస్తున్న నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు, ఉద్యోగ అవకాశాలు, భవిష్యత్ కార్యాచరణ, స్కిల్ హబ్‌ల కార్యకలాపాలు తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా అభ్యర్థుల్లో నైపుణ్యాలు పెంపొందించి.. ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాలు లభించేలా చేయాల్సిన అవసరముందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి కార్పొరేషన్ (ఏపీఎస్ఎస్‌డీసీ) నోడల్ ఏజెన్సీగా అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున స్కిల్ హబ్ ఏర్పాటుకానుందని.. మొదటిగా ఈ నెల 15వ తేదీన కాకినాడ రూరల్ నియోజవర్గానికి సంబంధించి ప్రభుత్వ ఐటీఐలో స్కిల్ హబ్ ప్రారంభం కానుందని తెలిపారు. తుని, పెద్దాపురం జగ్గంపేట, పిఠాపురం, ప్రత్తిపాడు, కాకినాడ అర్బన్ నియోజవర్గాల్లోనూ స్కిల్ హబ్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ నేపథ్యంలో ఆరోగ్య సంరక్షణ, డెయిరీ మేనేజ్‌మెంట్, ఫుడ్ ప్రాసెసింగ్, హాస్పిటాలిటీ తదితర అంశాల్లో శిక్షణ ఇచ్చేలా కోర్సులకు రూపకల్పన చేయాలని ఆదేశించారు. వైఎస్సార్ చేయూతతో పాటు వివిధ పథకాలు, కార్యక్రమాలు ఆసరగా మహిళలు వ్యాపారాలు చేస్తున్నందున వారికి అకౌంటింగ్, మార్కెటింగ్ వంటి ఫైనాన్షియల్ అంశాల్లో నైపుణ్యాలు పెంపొందించేలా శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇందుకు పరిశ్రమలు, మత్స్య, పశు సంవర్ధక, ఉద్యాన తదితర శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. స్కిల్ హబ్‌ల పూర్తి కార్యకలాపాలతో పాడు ఏడాది కాలానికి సంబంధించిన జిల్లా నైపుణ్య అభివృద్ధి ప్రణాళిక (డీఎస్‌డీపీ)ను రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. జాబ్ మేళాలు, శిక్షణ కార్యక్రమాలకు సంబంధించిన సమాచారాన్ని ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలని.. ప్రచార పత్రాలను కూడా రూపొందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ నైపుణ్య అభివృద్ధి కార్యాలయ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి డి.హరిశేషు, వికాస పీడీ కె.లచ్చారావు, జీఎం డీఐసీ టి.మురళి, మెప్మా పీడీ బి.ప్రియంవద, జిల్లా ఉద్యాన అధికారి బీవీ రమణ, మత్స్య అధికారి పీవీ సత్యనారాయణ, పశుసంవర్ధక అధికారి ఎస్.సూర్యప్రకాష్ తదితరులు హాజరయ్యారు.

# 17న నిర్వహించనున్న మధ్యాహ్న భోజన పథకం సభను జయప్రదం చేయండి



చింతపల్లి, (విశాఖ సమాచారమ్): ఈ నెల 17న చింతపల్లిలో మధ్యాహ్న భోజన పథకం అల్లూరి జిల్లా మహాసభను జయప్రదం చేయాలని, మధ్యాహ్న భోజనం పథకం జిల్లా నాయకులు, పసుపులేటి లక్ష్మి, కలుశెట్టి పద్మ, మినుముల జ్యోతి అన్నారు. చింతపల్లి సిఐటియు కార్యాలయంలో చింతపల్లి, జీకే వీధి మండలాల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా మొదటి మహాసభను ఈ నెల 17న చింతపల్లిలో నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మహాసభకు జిల్లా నలుమూలల నుంచి 200 మంది మధ్యాహ్న భోజన కార్మికులు రానున్నారని వెల్లడించారు, మధ్యాహ్నం భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేయనున్నామని వెల్లడించారు, 17న చింతపల్లిలో నిర్వహించ తలపెట్టిన ర్యాలీ, సభకు మధ్యాహ్న భోజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు, గూనురు వరలక్ష్మి, హాజరుకానున్నారని తెలిపారు, ఈ కార్యక్రమంలో కంకిపాటి లక్ష్మి, చింతపల్లి, జీకే వీధి మండలాలకు చెందిన మధ్యాహ్న భోజన కార్మికులు అధిక సంఖ్యలో హాజరు కవాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.


SITUATION VACANT
Medical representative for 41 yrs old reputed organizagtion at Vizianagaram. Call :8685663763

DRY FRUITS
Sri Lalithambika "Nutri Home DRY FRUITS. Badam Rs.680/- Cashew Rs. 680/- Call :7680039666

REQUIRED
COOK (Male / Female) for hostel at Vizianagaram. Call :9177734568

FOR SALE (HOUSE)
145Sqrd Individual house available at Babametta, Vizianagaram. Call :8500528021

FOR SALE (SITE)
150Sqft 24x60 North facing site at Padmavathi nagar, near Sachivalayam, Vizianagaram Call :8500528021

FOR SALE (HOUSE)
22x48 North facing Individual house available at Babametta, Vizianagaram. Call :8500528021

Flat For sale:
BS Layout, Seethammadhara, Near Port stadium East gate."Only 3 floors. Each floor 2 flats only. Over twenty years old. UDS.50.37 sq yds."Lift facility with two scooters parking. Rs. 55 lakhs contact: Sastry 9848197197

Flat For sale
Babametta 2000 sft south faceing 1 fllor trible bed room aviable if u want pls call me my contact no 8500528021

Flat For sale
Phool bag area 40×60. 267 sqd West facing .only 16500 any interest call me now 8500528021

Flat For sale
Prakruti Realesate YSR nagar.vuda bit South facing 36×45-180sqd just 9500

Flat For sale
VUDA PLOT SALE AT PM PALEM VIZAG""Location : Siddartha Nagar layout"Pm palem to Baba college Road."Pm.palem Last Busstand near."North Facing"160 Sqyds "Sqyd @50000/ slite rate Negotiable.."Ready for construction""Contact"MN Real Estate"9441114657

Flat For sale
1360 sq feet . Sai ratana highest.3bhk celling.. cobordes.. 1st floor.101.. Beside MH school.vizianagram.

Flat For sale
85 cents"Per cent 3 lakhs"East facing "Sangivalasa,tagar apuvallasa" Contact No: 8500528021

Flat For sale
Site for sale at roluguntla 30 acres with cachew trees (7 lakhs income this year) and coconut trees with farm house "Rs.35lakhs per acre

Flat For sale
Babametta individual house 130 sqrd west faceing if u want pls call me my contact no 8500528021

Flat For sale
Padmavathi nagar 200 sqrd east faceing if u want pls call me my contact no 8500528021

Medical Representative
needed for 41years old reputed organization at vizianagaram. call: 8685663763

# శత శాతం ఇ - క్రాప్ నమోదు జరగాలి

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా శత శాతం ఇ - క్రాప్ నమోదు జరగాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మండల అధికారులను ఆదేశించారు. వ్యవసాయ అనుబంధ శాఖ మండల అధికారులతో కలెక్టర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ను మంగళ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో ఏ ఒక్క రైతు నష్టపోకుండా ఉండేందుకు ఈ క్రాప్ నమోదు ప్రక్రియ గడువును ఇప్పటికే పెంచిందని అన్నారు. జిల్లాలో మిగతా 48 శాతం ఇ - క్రాప్ నమోదు కు నిర్దిష్ట ప్రణాళికతో పూర్తి చేయాలని సూచించారు. రైతు భరోసా కేంద్రాల పరిధిలోని ఇంకా నమోదు కాని రైతులతో మాట్లాడి వాలంటీర్ల సహాయంతో ఇ కె వై సి పూర్తి చేయాలన్నారు. రైతులకు పంటల



నష్టపరిహారం, ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకం వర్తించేందుకు ఇ- క్రాప్ నమోదు కొలమానం అని గుర్తు చేశారు. మండల వ్యవసాయ అధికారులు పూర్తి బాధ్యత వహించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ తో ఇ - క్రాప్ నమోదు ను పర్యవేక్షిస్తున్నందున సాంకేతిక సమస్యలు అధికమించి శత శాతం ఇ - క్రాప్ నమోదు జరగాలన్నారు.

పశుసంవర్ధక శాఖ అధికారులతో సమీక్షిస్తూ గ్రామాల్లో పశువులకు సోకుతున్న లంపి స్కిన్ ( బొబ్బర వ్యాధి)వ్యాక్సినేషన్ పై ఆరా తీశారు. జిల్లా లో 64 వేల లంపీ వ్యాక్సినేషన్ డోసులు అందుబాటులో ఉండగా 90 శాతం మేర పశువులకు వాక్సినేషన్ కార్యక్రమం చేపట్టినట్టు జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి ఆరిక ఈశ్వరరావు తెలిపారు. జిల్లా లోని పాడి రైతులకు 400 మెట్రిక్ టన్నుల సమీకృత పశు దాణా (టీ ఎమ్ అర్)కి 380 మెట్రిక్ టన్నులు పంపిణీ చేశామని చెప్పారు. అదనంగా 200 మెట్రిక్ టన్నుల పశు దాణా ను నిల్వలకు ప్రతిపాదనలు పంపించాలని కలెక్టర్ సూచించారు. పశువులకు అవసరమైన మందులను నిల్వలో ఉంచాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కె.రాబర్ట్ పాల్, జిల్లా ఉద్యాన వన అధికారి కె.ఎస్.ఎన్.రెడ్డి , జిల్లా మత్స్య శాఖ అధికారి వి.తిరుపతయ్య, జిల్లా సెరికల్చరల్ అధికారి పాల్ రాజ్, తదితరులు, పాల్గొన్నారు.

# పైడిమాంబకు పట్టువస్త్రాలను సమర్పించిన రాష్ట దేవాదాయ శాఖామంత్రి

**విజయనగరం:** ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీ పైడితల్లి సిరిమానోత్సవం సందర్భంగా, అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున, దేవాదాయ శాఖామంత్రి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ మంగళవారం పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆయనకు ఆలయ అధికారులు, పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ప్రసాదాన్ని, జ్ఞాపికను అందజేశారు. మంత్రితోపాటు దేవాదాయశాఖ కమిషనర్ డాక్టర్ ఎం.హరి జవహర్ లాల్ కూడా అమ్మవారిని దర్శించుకున్నారు.

**పైడిమాంబ దయతో ఉత్తరాంధ్రకు రాజధాని**

శ్రీ పైడితల్లి అమ్మవారి దయతో, ఉత్తరాంధ్రలోని విశాఖపట్నం పరిపాలనా రాజధానికిగా మారాలని, దేవాదాయశాఖామంత్రి కొట్టు



సత్యనారాయణ ఆకాంక్షించారు. అమ్మవారి దర్శనం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. అమ్మవారు రాష్ట్ర ప్రజలను, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డిని చల్లగా చూడాలని కోరారు. అధికార వికేంద్రీకరణ, సమాన అభివృద్ధి కోసం ప్రభుత్వం మూడు రాజధానుల ప్రతిపాదన చేసిందన్నారు. శ్రీకృష్ణ కమిటీ, శివరామకృష్ణ కమిటీ, జిఎన్ రావ్ కమిటీ సిఫార్సులు కూడా ఇదేవిషయాన్ని చెప్పాయని అన్నారు. అమరావతికి కూడా అన్యాయం జరగదని, అక్కడా శాసన రాజధాని ఉంటుందని చెప్పారు. కానీ కొంతమంది నాయకులు దుర్భిద్ధితో, తమ స్వార్థం కోసం మూడు రాజధానులను అడ్డుకొనేందుకు ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. టిడిపి కనుసన్నల్లో, వారితోనే అమరావతి పాదయాత్ర జరుగుతోందని, ఇదొక ఫేక్ యాత్ర అని మంత్రి ఆరోపించారు. మంత్రితోపాటు జెడ్పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఇతర నాయకులు ఉన్నారు.

# 12 లక్షలతో నాడు - నేడు పనులకు శ్రీకారం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మండలం, వెంకట రాయుడుపేట గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనలో బాగంగా వంటశాల, బాత్ రూంలు, ఇతర అభివృద్ధి పనులతో పాటుగా అంగన్వాడీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే అలజంగి జోగారావు చేతుల మీదుగా ఘనంగా శంఖుస్థాపన నిర్వహించు కోవడం జరిగినది. ఎమ్మెల్యే మాట్లాడుతూ మన సీఎం వైయస్ జగన్ రాష్ట్రంలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు అని ప్రతీ ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేసి విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించి, వారి భవిష్యత్ కు బంగారు బాటలు వేస్తుంది అని అందు కొరకు ఈ మూడేళ్ల కాలంలో వేళ కోట్ల రూపాయలు వెచ్చించడం జరిగింది అని తెలిపారు. అలానే ప్రీ ప్రైమరీ స్థాయిలో కూడా పిల్లలకు మంచి వసతులు కల్పించాలనే ఉద్దేశంతో అధునూతన వసలతో కూడిన అంగన్వాడీ కేంద్ర భవన నిర్మాణానికి కూడా ఘనంగా శంకుస్థాపన నిర్వహించుకోవడం జరిగినది అని ఈ మొత్తం అభివృద్ధి పనులకు గాను 28 లక్షల రూపాయల నిధులను ప్రభుత్వం మంజూరు చేయడమే కాకుండా ఈపనులు అత్యంత నాణ్యతా ప్రమాణాలతో నిర్మాణం చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుంది అని తెలిపారు.కావున విద్యార్థుల తల్లీ దండ్రులు అందరూ కూడా ప్రభుత్వం అందిస్తున్న విద్యా ప్రోత్సాహకాలను అందబుచ్చుకుని తమ పిల్లల్ని బాగా చదివించుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు ఎంపీపీ మజ్జి శోభారాణి, జెడ్పీటీసీ బలగ రేవతమ్మ, మండల పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, గ్రామ సర్పంచ్ చింత సావిత్రి, స్కూల్ కమిటీ చైర్పర్సన్,పాఠశాలప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు, వైసీపీ సీనియర్ నాయకులు చింత వెంకట్ నాయుడు, చింతల ప్రసాదరావు, బలగ నాగేశ్వరరావు, మజ్జి శేఖర్, వి గురు రాజు, మువ్వల సత్యం నాయుడు, మడక విశ్వనాథం, తీళ్ల శివునాయుడు, తెర్లి రామస్వామి, స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మార్చి నాటికి నాడు-నేడు పనులు పూర్తి కావాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో నాడు - నేడులో భాగంగా పాఠశాలల ఆధునీకరణ పనులను 2023 మార్చి నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెండవ విడత నాడు నేడు పనులలో భాగంగా జిల్లాలో 545 స్కూళ్లను ఆధునీకరణ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ఇప్పటి వరకూ 424 స్కూళ్ల ఆధునీకరణ పనులు ప్రారంభించామని తెలిపారు. వాటికి నిధులను విడుదల చేశామని అన్నారు. మిగిలిన స్కూళ్ళ ఆధునీకరణ పనులను మార్చి నాటికి త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారి డా.ఎస్.డి.వి.రమణ ను ఆదేశించారు. ఇప్పటి వరకూ 33 శాతం పనులు పూర్తి అయ్యాయని, మార్చి నాటికి శతశాతం పనులు పూర్తి చేయాలని తెలిపారు. అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో పనులను పరిశీలించి జిల్లాను ప్రథమ స్థానంలో కి తీసుకు వచ్చేలా కృషి చేయాలని అన్నారు. గ్రౌండింగ్ చేసిన పనులను ఎప్పటికప్పుడు ఎస్ టి. ఎమ్. ఎస్.లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. అసిస్టెంట్ ఇంజనీర్, మండల విద్యా శాఖాధికారి, జిల్లా విద్యాశాఖాధికారి, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ కలసి సమన్వయంతో పనిచేస్తే త్వరితగతిన పనులు పూర్తి అవుతాయని వివరించారు. జిల్లా ప్రథమ స్థానంలో నిలిచేలా అందరూ కృషి చేయాలని అన్నారు జిల్లాలో నాడు-నేడు లో భాగంగా స్కూళ్లలో జరుగుతున్న పనులు కాంపౌండ్ వాల్, అదనపు తరగతి గదుల నిర్మాణం, డ్రింకింగ్ వాటర్, ఎలక్ట్రిసిటీ, టాయిలెట్స్, గ్రీన్ చాక్ బోర్డ్, ఫ్లోరింగ్ పనులను ప్రతిరోజు అధికారులు సందర్శించాలని ఆదేశించారు. మధ్యాన్న భోజన పథకానికి బిల్లుల చెల్లింపులో జాప్యం ఉండకూడదని విద్యార్థుల హాజరు శతశాతం ఉండేలా చర్యలు చేపట్టాలని జిల్లా విద్యాశాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏపిఓ వై. శంకరరావు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో రాష్ట్రాభివృద్ధి ఆర్థికంగా కుంటుపడింది. పావని

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** పెరిగిన ధరలతో పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు..

టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు మాజీ మేయర్, కాకినాడ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు సుంకర పావని ఆధ్వర్యంలో బాదుడే బాదుడు కార్యక్రమం ఈ రోజు 28వ డివిజన్ లో ఇంటి ఇంటికి వెళ్లి ప్రజలకు కరపత్రం పంపణి చేయటంజరిగింది.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్యాస్, విద్యుత్, బస్సు చార్జీలు అకాశాన్ని అంటాయని అన్నారు , పట్టణలలో చెత్త పన్ను వెయ్యటం, నూతన విద్య విధానం పేరుతొ పాఠశాలలు



విలీనం, ఇసుక, మద్యం మాఫియాలు వంటి అనేక సమస్యల మీద ప్రజలు వైసీపీ ప్రభుత్వం మీద తీవ్ర వ్యతిరికంగా ఉన్నారని దుయ్యబెట్టారు..

రాబోయే ఎన్నికలలో వైసీపీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని మళ్ళీ చంద్రబాబు అధికారంలోకి రావటం ఖాయమని పావని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రజలు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరణ

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం రెవెన్యూ డివిజనల్ అధికారి గా కె.హేమలత మంగళవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఇదివరకు పాలకొండ రెవెన్యూ డివిజనల్ అధికారిగా పనిచేసి బదిలీపై పార్వతీపురం ఆర్డీవో గా నియమితులైన విషయం అందరికీ విదితమే. జిల్లా కేంద్రమైన పార్వతీపురం డివిజన్లో ప్రభుత్వ ప్రాధాన్య అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని సూచించారు.

# ఈనాటి సత్య సందేశం
## శ్వాస విజ్ఞానం

శ్వాసతో పుట్టిన మనం, శ్వాస విడిచి వెళ్లిపోయేలోపు అసలా శ్వాసనే గుర్తించకపోవడం, పట్టించుకోకపోవడం ఓ విచిత్రము. అట్టి శ్వాసను మనం గుర్తించకపోయినా, దాని శక్తిని మనం పట్టించుకోకపోయినా ం మనం మనకు తెలియకుండానే దాన్ని మనం ఉపయోగించుకొంటాము. ఉదాహరణకు, ఏదైనా బరువు ఎత్తేటప్పుడు కానీ, కాలువలు దాటవలసి వచ్చినప్పుడు కానీ అసంకల్పితంగానే మనం శ్వాసను బిగిస్తాము. కొన్ని సెకన్లు మాత్రమే జీవించే ప్రాణి నుండి బ్రహ్మం వరకు అందరూ శ్వాసిస్తారు. అలాగే శిలలు, పర్వతాలు, కొండలే కాకుండా ఆకాశం కూడా శ్వాసిస్తుంటుంది. సెకనుకు 18 కి.మీ.ల చొప్పున ఆకాశం వ్యాకోచిస్తుందని శాస్త్రజ్ఞులు పేర్కొన్నారు.

**శ్వాస - సోహం:-** మనం శ్వాస తీసుకున్నప్పుడు 'సో' అనే శబ్దం, వదిలేటప్పుడు 'హం' అనే శబ్దం వచ్చును. 'సో'లో 'ఓ' అనే శబ్దం, 'హం'లో 'మ్' అన్న శబ్దం అంతర్లీనంగా ఉన్నది. ఈ రెండు కలిపి 'ఓం' అవుతుంది. ఓం అనగా బ్రహ్మ, విష్ణు, మహేశ్వర శక్తి అనగా ఆదిపరాశక్తి. ఈ వివరణ మనకు తెలియక పోయినా, ఒక్కసారి మనము శ్వాస తీసుకుని వదిలినచో, ఆ ఆదిపరాశక్తి యొక్క ప్రభావం ఖచ్చితంగా మన మీద ఉండి తీరుతుంది అని ఋషుల వాక్కు.

శ్వాస ఎంత వరకు లోపలికి తీసుకుంటామో, అక్కడి నుండే మళ్ళీ వదలిపెడుతున్నాము. ఈ ఉచ్ఛ్వాసకు నిశ్వాసకు మధ్యన ఉండు బిందువు 'శక్తి' యొక్క స్థానం అని తెలుసుకుని, ఆ బిందువు మధ్య ఖాళీ జాగాపై దృష్టి ఉంచగలిగితే అదే 'ప్రాణాయామము' అనబడుతుంది.

**శ్వాస - ఆయుష్షు:-** ప్రాణికోటికి భగవంతుడు ఆయుష్షును శ్వాస లెక్కలో ఇవ్వడం జరిగింది. నిమిషానికి ఎక్కువ శ్వాసలు ఖర్చుపెట్టినచో- తక్కువ ఆయుష్షు, మరి నిమిషానికి తక్కువ శ్వాసలు తీసుకున్నచో - ఎక్కువ ఆయుష్షు కలిగి ఉంటారు. సాధారణ మానవుడు సాధారణ కాలంలో నిమిషానికి 15 సార్లు శ్వాస తీసుకుంటాడు. పరుగెత్తినపుడు, కోపంగా ఉన్నప్పుడు 18-24 సార్లు శ్వాసిస్తాడు. కామకేళి అనగా మైథున కాలంలో 35 సార్లు అంటే అన్నిటికన్నా ఎక్కువ శ్వాసలు ఖర్చు పెడతాడు. మనిషి సరాసరిన రోజుకు 21,600 సార్లు శ్వాసిస్తాడు.

కోతి నిమిషానికి 32 సార్లు శ్వాసించి 20 సంవత్సరాలు జీవిస్తుంది.

కుక్క నిమిషానికి 38 సార్లు శ్వాసించి 13 సంవత్సరాలు జీవిస్తుంది.

గుర్రం 19 సార్లు శ్వాసించి 35 సంవత్సరాలు జీవిస్తుంది.

తాబేలు నిమిషానికి 5 సార్లు శ్వాసించి 200 సంవత్సరాలు జీవిస్తుంది.

**శ్వాస - నాడులు:-** మన శరీరములో 272000 నాడులున్నాయి. నాడులనగా ప్రాణవాయువు (శ్వాస) యొక్క రాకపోకలకు మార్గములు, నరములు కావు. ఈ 272000 నాడులలో 10 నాడులు ప్రధానమైనవి. వీటిని దశ నాడులు అని పిలుస్తారు. అవి..

1. ఇడ నాడి - ఎడమ ముక్కు రంధ్రం నందు 2. పింగళ నాడి - కుడి ముక్కు రంధ్రం నందు 3. సుషుమ్న నాడి - నాసికాగ్రం నందు 4. గాంధారి నాడి - కుడి నేత్రం 5. అస్తిని నాడి - ఎడమ నేత్రం 6. పూష నాడి - కుడి చెవి 7. యశస్విని నాడి - ఎడమ చెవి 8. ఆలంబన నాడి - నోరు 9. లకుహ నాడి - శిశ్నము 10. శంభని నాడి - గుదము

మరణం సంభవించినప్పుడు పైన ఉదహరించిన 10 ద్వారాలలో ఏదో ఒక ద్వారం గుండా ప్రాణం బయటకు పోవును.

**వీటిల్లో అత్యంత ప్రధానమైనది 3 నాడులు. అవి**

1. ఇడ నాడి - ఎడమ ముక్కు రంధ్రం నందు 2. పింగళ నాడి - కుడి ముక్కు రంధ్రం నందు 3. సుషుమ్న నాడి - నాసికాగ్రం నందు

మనం తీసుకుంటున్న శ్వాస కుడి ముక్కు ద్వారా ఎక్కువగా బయటకి ప్రవేశిస్తే సూర్యనాడి పనిచేస్తుందని, ఎడమ ముక్కు ద్వారా ఎక్కువగా బయటకు వస్తే చంద్ర నాడి పనిచేస్తుందని తెలుసుకోవలెను. సుషుమ్న నాడి యందు శ్వాస ఆడుతున్నప్పుడు రెండు ముక్కు రంధ్రాల గుండా శ్వాస బయటకు వస్తుంటుంది. ఎడమ నుండి కుడికి, కుడి నుండి ఎడమకు శ్వాస మార్చుకుంటున్నప్పుడు కొన్ని సెకన్లు మాత్రమే సుషుమ్న నాడి యందు శ్వాస నడుస్తుంది. ఈ సమయంలో మనం ఏమి ఆశించిన అవి సిద్ధించును.

సూర్యనాడి ఉష్ణ శక్తికి, చంద్రనాడి శీతల శక్తికి ప్రతీకలు. అందువలన శీతల వ్యాధులకు సూర్యనాడి, ఉష్ణ సంబంధిత వ్యాధులకు చంద్రనాడి ఉపయోగకరము. మరి సూర్యనాడి నడుస్తున్నప్పుడు ఘన పదార్థాలు, చంద్రనాడి నడుస్తున్నప్పుడు ద్రవపదార్థాలు తీసుకోవడం ఉత్తమం. కొద్దిసేపు ఎడమ చేతి కింద ఒత్తిడి తెచ్చిన లేదా ఎడమ వైపు తిరిగి పడుకున్నా కుడి శ్వాస ఆడడం ప్రారంభమవుతుంది., అలాగే ఎడమ శ్వాసను నడపాలంటే కుడి చేతి కింద ఒత్తిడి తెచ్చిన లేక కుడి వైపు తిరిగి పడుకున్నా కొద్దిసేపట్లో ఎడమవైపుకు మారుతుంది.

స్త్రీ, పురుషులిద్దరూ ఒకే నాడి నడుస్తుండగా సంయోగం చేసినా అసలు గర్భధారణ జరుగదు. పురుషుని యొక్క ఎడమ స్వరం, స్త్రీ యొక్క కుడి స్వరం పని చేస్తుండగా సంయోగం జరిగితే పుత్రికా సంతానం కలుగుతుంది., అలాకాకుండా పురుషుని యొక్క కుడి స్వరం, స్త్రీ యొక్క ఎడమ స్వరం పనిచేస్తుండగా సంయోగం జరిగితే పుత్ర సంతానం కలుగుతుంది.

**శ్వాస - పంచప్రాణాలు:-** శ్వాస రూపంలో మనం తీసుకున్న వాయువు నాసికా రంధ్రాల గుండా ప్రవేశించగానే ఐదు భాగాలుగా విడిపోయి

1. ప్రాణము 2. అపానము 3. వ్యానము 4. ఉదానము 5. సమానము అను ఐదు ప్రాణములుగా మారిపోతుంది.

1.ప్రాణము:- అనంతాకాశంలో నుంచి ఎవరి శక్తి మేరకు వారు లోనికి తీసుకొని వాయువు.

2. అపాన వాయువు:- బయటికి వస్తున్న వాయువును అపాన వాయువు అని అంటారు. ఈ వాయు సహాయంతోనే మల మూత్ర విసర్జనలే కాక శరీరంలోని సమస్య మాలిన్యాలను బయటకు నెట్టబడుతున్నాయి.

3. వ్యాన వాయువు:- మన శరీరానికి మానవాకృతి నివ్వడానికి సహకరించే వాయువు. ఈ వాయువు యొక్క దోషం వల్ల అంగవైకల్యం, మానసిక ఎదుగుదల లోపం, శారీరక ఎదుగుదల లోపం (మరుగుజ్జుతనం) ప్రాప్తించును.

4. ఉదాన వాయువు:- దీని సహాయంతో మనం మాట్లాడగలుగుతున్నాము. దీని లోపం వల్ల నత్తి, నంగి, ముద్ద మాటలు, బొంగురు గొంతు సమస్యలు కలుగును.

5. సమాన వాయువు:- దీని సహాయంతోనే మనం తీసుకున్న ఆహారం శక్తిగా మారి ఏ ఏ భాగానికి ఎంతెంత శక్తి పంపిణీ చేయాలో అంతంత పంపి సమతుల్యాన్ని కలుగజేస్తుంది. దీని లోపం వల్ల శరీరం తూలి పడటం సంభవించును.

**శ్వాస - చక్రాలు:-**

ఈ శ్వాస ప్రతిరోజు ఉదయము సరిగ్గా 6 గంటలకు మొదలై మూలాధార చక్రము నందు - 600 సార్లు, స్వాధిష్ఠాన చక్రము నందు - 6000 సార్లు, మణిపూరక చక్రము నందు - 6000సార్లు, అనాహత చక్రము నందు - 6000 సార్లు, విశుద్ధి చక్రము నందు - 1000 సార్లు, ఆజ్ఞా చక్రము నందు - 1000 సార్లు, సహస్రారము నందు - 1000 సార్లు, అనగా, రోజుకు 21600 సార్లు పయనిస్తోంది.

**శ్వాస - అంగుళాలు:-** సాధారణంగా శ్వాసను సాధకుడు 12 అంగుళాలు వదులుతాడు. శ్వాసను ఎవరైతే లోతుగా - నిదానంగా - దీర్ఘంగా తీసుకొని దానిపై దృష్టి ఉంచి విడవటం చేస్తుంటే శ్వాస యొక్క అంగుళాలు తగ్గును.

శ్వాసను 11 అంగుళాలకు కుదిస్తే - ప్రాణం స్థిరమవుతుంది.

శ్వాసను 10 అంగుళాలకు కుదిస్తే - మహాకవి అవుతాడు.

శ్వాసను 9 అంగుళాలకు కుదిస్తే - బ్రహ్మానందం కలుగుతుంది.

శ్వాసను 8 అంగుళాలకు కుదిస్తే - దూరదృష్టి కలుగును.

శ్వాసను 6 అంగుళాలకు కుదిస్తే - ఆకాశగమనం చేయగలుగుతాడు.

శ్వాసను 4 అంగుళాలకు కుదిస్తే - సర్వ సిద్ధులు ప్రాప్తిస్తాయి.

శ్వాసను 2 అంగుళాలకు కుదిస్తే - కావలసిన రూపం ధరించిగలుగుతాడు.

శ్వాసను 1 అంగుళానికి కుదిస్తే - అదృశ్యం అవ్వగలరు.

మరింత సాధన చేయగా శ్వాస అవసరమే వారికి ఉండదు. అలాంటి వారు అమరులు అవుతారు.

**శ్వాస - సృష్టి వయస్సు:-**

మనము రోజుకు తీసుకునే శ్వాసలను (21600) రెట్టింపు చేసి ఒక సున్నను చేర్చిన కలియుగం - 4,32,000 సంవత్సరాలు.

రెట్టింపు చేసిన ద్వాపర యుగం - 8,64,000 సంవత్సరాలు.

మూడు రెట్లు చేసిన త్రేతా యుగము- 12,96,000 సంవత్సరాలు.

నాలుగు రెట్లు చేసిన కృత యుగము - 17,28,000 సంవత్సరాలు.

పది రెట్లు చేసిన చతుర్ యుగము ( కలింద్వాపరంత్రేతాం కృతయుగములు) - 43,20,000 సంవత్సరాలు.

**శ్వాస - సాధన:-** సుఖంగా ఉండే పద్ధతిలో కూర్చొని, మృదువుగా కళ్లుమూసుకుని, మన నాశికా రంధ్రాల ద్వారా లోపలికి ప్రవేశించిన శ్వాస తిరిగి అదే నాశికా రంధ్రాల ద్వారా బయటకు వెళ్లడాన్ని గమనిస్తుండాలి. ఇలా చేయగా, చేయగా మనస్సు యొక్క పరుగు క్రమేపీ తగ్గి క్రమక్రమంగా ఆగిపోతుంది. అప్పుడు బ్రహ్మరంధ్రం ద్వారా అనంతమైన విశ్వమయప్రాణశక్తి లభ్యమౌతుంది.

మరి ఇంతటి శక్తివంతమైన శ్వాసకు సంబంధించిన సాధన చేసుకునేందుకు మనము ఏ హిమాలయాలకు, ఏ అరణ్యాలకు వెళ్ళి పోవాల్సిన అవసరం లేదు. ఎక్కడ ఉన్న వాళ్ళు అక్కడే ఉంటూ, ఎలా ఉన్న వాళ్ళు అలాగే ఉంటూ, మనం చేసే పనులు ఏవి మానుకోకుండానే, ఖాళీగా ఉన్న సమయంలో ఈ అద్భుత సాధన సులువుగా చేసుకోవచ్చు. దీనిని చిన్న పిల్లల (5 సం''ల) నుండి ముసలి వారి దాకా ఎవరైనా చేయవచ్చును.

84 లక్షల జన్మల తరువాత లభ్యమైన ఈ మానవ జీవితమును వృధా చేయకుండా, వివేకవంతులముగా దీనిని సద్వినియోగపరచుకోగలరు.

# రైల్‌టెల్‌తో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్న ఎన్ఎండీసీ

**విజయవాడ, (పీఐబీ):** మైనింగ్ దిగ్గజ సంస్థ ఎన్ఎండీసీ తన కార్పొరేట్ కార్యాలయాలు, మైనింగ్ కేంద్రాలలో ఐసీటీ, డిజిటల్ సొల్యూషన్స్ కోసం రైల్‌టెల్‌తో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. సోమవారం హైదరాబాద్ లోని ఎన్ఎండీసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో రెండు సంస్థలు ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఎన్ఎండిసి సిఎండి శ్రీ సుమిత్ దేబ్ సమక్షంలో ఎన్ఎండిసి జీఎం (సి అండ్ ఐటి) శ్రీ హెచ్ సుందరం ప్రభు మరియు రైల్‌టెల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ మనోహర్ రాజా ఎంఒయు పై సంతకాలు చేశారు.

రెండు సంస్థల మధ్య కుదిరిన ఒప్పందం వనరుల సక్రమ వినియోగం, ఖనిజ సంపదకు జవాబుదారీతనాన్ని పెంపొందించి, మైనింగ్ రంగంలో డిజిటల్ పరివర్తనకు మార్గం సుగమం చేస్తుందని ఎన్ఎండిసి సిఎండి శ్రీ సుమిత్ దేబ్ అన్నారు. భారతదేశపు ప్రముఖ మైనింగ్ సంస్థగా గుర్తింపు పొందిన ఎన్ఎండీసీ ఆటోమేషన్ మరియు డిజిటలైజేషన్‌కు తొలుత నుంచి ప్రాధాన్యత ఇస్తున్నదని అన్నారు. . రైల్‌టెల్‌తో కుదిరిన అవగాహన వల్ల ఈ కార్యక్రమాలు మరింత వేగంగా అమలు జరుగుతాయని శ్రీ సుమిత్ దేబ్ అన్నారు.

సమర్థత మరియు పారదర్శకతను పెంపొందించే కన్సల్టెన్సీ, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ మరియు ఎగ్జిక్యూషన్ సేవలను రైల్‌టెల్ అందిస్తుందని ఎన్ఎండిసి డైరెక్టర్ (ఫైనాన్స్) శ్రీ అమితవ ముఖర్జీ అందజేస్తుందని తెలిపారు. ఎన్ఎండిసిని ప్రముఖ సంస్థల సరసన నిలబెట్టేందుకు ఈ ఒప్పందం దోహద పడుతుందని అన్నారు.

ఎన్ఎండీసీ కార్యకలాపాలు సాగిస్తున్న 11 కేంద్రాల్లో ఎంపిఎల్ఎస్, వీపీఎన్ , 7 కేంద్రాల్లో ఇంటర్నెట్ లీజ్డ్ లైన్‌లు (ఐఎల్ఎల్) హై-డెఫినిషన్ వీడియో కాన్ఫరెన్సింగ్ సొల్యూషన్‌లను గత 7 సంవత్సరాల నుంచి నేషనల్ రైల్వే టెలికామ్ సేవలను అందిస్తోంది. ఒప్పందాన్ని కొనసాగించేందుకు వీలుగా రైల్‌టెల్‌తో ఎన్ఎండీసీ కొత్తగా అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది.

# రెండు వారాల పాటు జరగనున్న 53వ ఎన్‌సిజిజి

**విజయవాడ, (పీఐబీ):** బంగ్లాదేశ్ సివిల్ సర్వెంట్లకు ఫీల్డ్ అడ్మినిస్ట్రేషన్‌లో రెండు వారాల 53వ కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రామ్ ముస్సోరీలోని నేషనల్ సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (ఎన్‌సిజిజి)లో ఈరోజు ప్రారంభమయింది. 2019కి ముందు బంగ్లాదేశ్‌లోని పదిహేను వందల మంది సివిల్ సర్వెంట్లు ఎన్‌సిజిజిలో శిక్షణ పొందారు.మొదటి దశ విజయవంతంగా పూర్తయిన తర్వాత బంగ్లాదేశ్‌లోని మరో 1,800 మంది సివిల్ సర్వెంట్ల సామర్థ్య నిర్మాణాన్ని చేపట్టారు. ఇది 2025 నాటికి పూర్తి చేయడానికి ప్రణాళిక చేయబడింది.

అసిస్టెంట్ కమిషనర్లు, జిల్లా ఉప నిర్వాయ్ అధికారులు/ఎన్‌డిఎంలు మరియు అదనపు డిప్యూటీ కమీషనర్లు వంటి బంగ్లాదేశ్ సివిల్ సర్వీస్‌కు చెందిన 1,727 ఫీల్డ్ లెవల్ ఆఫీసర్‌లకు శిక్షణ ఇచ్చిన ఏకైక సంస్థ ఇది. బంగ్లాదేశ్‌లోని అప్పటి యాక్టివ్ డిప్యూటీ కమిషనర్లందరికీ కూడా ఇది శిక్షణ ఇచ్చింది. కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రామ్‌లు ప్రారంభించి ఒక దశాబ్దం అయ్యింది. అందువల్ల చాలా మంది ట్రైనీ అధికారులు బంగ్లాదేశ్ ప్రభుత్వంలో అదనపు సెక్రటరీ మరియు సెక్రటరీ స్థాయికి చేరుకున్నారు. ఫలితంగా రెండు దేశాల మధ్య పాలనలో సమన్వయం ఏర్పడింది.

నేషనల్ సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్‌ను 2014లో భారత ప్రభుత్వం దేశంలో ఒక అత్యున్నత సంస్థగా ఏర్పాటు చేసింది. ఇది మంచి పాలన, విధాన సంస్కరణలు, శిక్షణ మరియు సామర్థ్యాన్ని పెంపొందించడం మరియు థింక్ ట్యాంక్‌గా పని చేయడంపై దృష్టి పెడుతుంది. ఎంఈఏ భాగస్వామ్యంతో ఇది అనేక ఇతర దేశాల సివిల్ సర్వెంట్ల సామర్థ్య నిర్మాణాన్ని చేపట్టింది. బంగ్లాదేశ్, కెన్యా, టాంజానియా, ట్యునీషియా, సీషెల్స్, గాంబియా, మాల్దీవులు, శ్రీలంక, ఆఫ్ఘనిస్తాన్, లావోస్, వియత్నాం, భూటాన్, మయన్మార్ మరియు కంబోడియా వంటి 15 దేశాల సివిల్ సర్వెంట్లకు ఈ సంస్థ శిక్షణను ఇచ్చింది. ఈ శిక్షణలో పాల్గొన్న అధికారులు అది ఉపయోగకరంగా ఉన్నట్లు గుర్తించారు.

అభివృద్ధి చెందుతున్న దేశాల సివిల్ సర్వెంట్‌లకు కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రామ్ అత్యాధునిక పరిజ్ఞానం, నైపుణ్యాలు మరియు సాధనాలతో సన్నద్ధం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది సుపరిపాలన మరియు అంతిమంగా సుస్థిరమైన అభివృద్ధిని సాధిస్తుందని అంచనా వేయబడింది, తద్వారా చక్రాన్ని తిరిగి ఆవిష్కరించాల్సిన అవసరం లేదు. దేశంలో ఇ-గవర్నెన్స్, డిజిటల్ ఇండియా, పబ్లిక్ సర్వీసెస్ సార్వత్రికీకరణ, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల విధానం, సర్వీస్ డెలివరీలో ఆధార్ వినియోగం, ప్రజా ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగం మరియు విపత్తు నిర్వహణ వంటి కార్యక్రమాలను కేంద్రం పంచుకుంటుంది. కార్యక్రమంలో పాల్గొనేవారిని ఢిల్లీ మెట్రో, స్మార్ట్ సిటీ, మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యోగా, సెంట్రల్ ఇన్ఫర్మేషన్ కమిషన్, ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మొదలైన సంస్థలను పరిశీలించేందుకు కూడా తీసుకువెళతారు.

## కమనీయ నగరం కాకినాడ
## అసలు పేరు కోకనాడ

కోకనాడ పేరు రైల్ బండికి ఇచ్చి కాకినాడ గా రూపాంతరం.
తూర్పుగోదావరి జిల్లా కే తలమానికం.
విశ్రాంతి ఉద్యోగుల భూతల స్వర్గం.
మన కాకినాడ నగరం.

నాయకర్ గారి విద్యా భిక్షే MSN చారిటీస్.
సాంకేతిక విద్యకు ఆలవాలం ఆంధ్ర పాలిటెక్నిక్.
అదే సామాన్య విద్యార్థుల పాలిట వరం.
ప్రాంగణం చుట్టూ క్షార మడుగులు.
లోపల అన్నీ విద్యాలయాలు.

తరతరాలుగా ఉప్పుటేరు మీద నిలుచున్న వారధి.
జగన్నాథపురం వారధి.
తరాలు మారినా పెరగని వారధి.
నిత్యం పెరుగుతోంది రద్దీ.
చిరు వ్యాపారుల బ్రతుకు రథ జీవన సారధి.

అతి పెద్ద బోధన ఆసుపత్రి GGH.
అధునాతన టెక్నాలజీతో సామాన్యుడి వైద్యం.
పనితీరు మొత్తం దేశానికే తలమానికం.
వైద్యో నారాయణో హరి పేరు సార్థకం

చెరువులన్నీ చరిత్ర లో మునిగి పోయిన.
బాలాజీ మటుకు TTD వారి మండపంలో.
అదే బాలాజీ చెఱువు.
విత్తనాల నుండి విందుల వరకు దొరికే జంక్షన్.

బ్రిటిష్ వారి కట్టడాలకు మచ్చు తునక కలెక్టర్ బంగ్లా.
తరాలు మారి రంగులు వెలిసిన గచ్చు పెచ్చు లూడలేదు.

ఆధునిక హంగులు లేని శాంతి భవన్ హోటల్.
అన్నీ దిల్ పసంద్ అయ్యే రుచు లే.

అతి పురాతన విద్యాలయం పి ఆర్ కాలేజ్.
పి ఆర్ కాలేజ్ అంటే prestigious కాలేజ్.
పిఠాపురం మహారాజు వారి విద్యా భిక్ష.
ప్రాంగణం అపర సరస్వతీ నిలయం.
విద్యాకుసుమాలు అన్నీ కవిగా కలెక్టరుగా
యాక్టరుగా డాక్టర్లుగా జీవన ప్రయాణం.

దేవాలయాలు ఎన్ని ఉన్నాయో తెలియదు కానీ
ప్రపంచానికి కాలగమనాన్ని తెలిపే నేమాని పంచాంగం.
ఈ వీధి లోనే కాపురం
. అదే దేవాలయం వీధి.

పెద్దాపురం చాంతాడులా పేద్ద రోడ్డుమెయిన్ రోడ్డు.
టూ టౌన్ నుండి జగన్నాథపురం బ్రిడ్జి వరకు సాగే రోడ్డు.
విత్తం ఉండాలేగాని అన్నీ దొరికే అందమైన రోడ్డు.
షాపింగ్ కి అనువైన పార్కింగ్ కి ప్లేస్ లేని రోడ్డు.
గోల్డ్ షాప్ లు ఉండే గోల్డ్ మార్కెట్ సెంటర్
మడతకాజా అమ్మే మసీద్ సెంటర్.
మెయిన్ రోడ్డు కి సెంటర్ పాయింట్.

సమస్తం పుస్తకాలమయం జిల్లా గ్రంథాలయం.
సభలు సమావేశాలు నిత్యం జరగడం.
అద్దేపల్లి సుర గాలి మనల్ని వీడిపోవడం మన దురదృష్టం.

పెద్ద బజార్ అంతా షాపులు మయం.
అది పెద్ద మాయా బజార్ .
దాటాలంటే పెద్ద బేజారు.

పిండాల మాట కాకికే తెలుసు
నామధేయం మాత్రం పిండాల చెరువు.
ఆ పేరు ఎందుకు వచ్చిందో ఎవరికి తెలుసు.
చెరువులో ఉన్న అఖిలాండేశ్వరుడు కే తెలుసు.

రెడ్డి గారి వారధి నుండి స్వప్న వరకు సినిమాల రోడ్డు.
గోడల నిండా సినిమా వాల్ పోస్టర్లు
విడుదలయ్యే చిత్రాల కోసం క్యూలో యువతలు.
రోడ్డుమీదే బతుకు చిత్ర విచిత్రాలు.బుట్టల అల్లికలు.
కళాభిమానుల మందిరం సూర్య కళా మందిరం.

సుబ్బయ్య గారు సుర లోకం వెళ్లిపోయినా.
బుట్ట భోజనం మాత్రం కాకినాడ కే అంకితం
చాపల్యం తీరేది సుబ్బయ్య గారి హోటల్ లోనే.

పిల్లల ఆటపాటలకు అండగా ఉన్నాయి
గాంధీ పార్క్ ,జన్మ భూమి పార్కు.

పెసరట్టు ఉప్మా అందరూ మెచ్చే టిఫిన్.
పొట్టి పెసరట్టు కాకినాడ కే స్వంతం.

అమ్మలు గన్న అమ్మ నూకాలమ్మ.
ఆమె గుడి కాకినాడ నడి బొడ్డు కే అలంకారం.

తరతరాలుగా కాకినాడ వాసుల దాహార్తిని తీర్చేది.
కుళాయి చెరువు.
సాయంత్రపు వేళల్లో వాకర్స్ కు నెలవు.

తన పట్టపు రాణి మీద ప్రేమతో ఓ గుడి.
అదే భాను లింగేశ్వరుడి గుడి భా ను గుడి.
పిఠాపురం రాజా వారి కట్టుబడి.
కొండంత పాకంతో కోటయ్య కాజా.
అందరికీ కాకినాడ అంటే అదే మజా.
గుటక గుటక లో రుచి చార్మినార్ టీ.

భానుగుడి నుండి సర్పవరం జంక్షన్ వరకు సాగే రోడ్డు
పిఠాపురం వెళ్లే రోడ్డు.
మధ్యలో రిజర్వ్ లైన్ ,పోలీసుల గృహ సముదాయం.
ఎదురుగా ఎస్‌పి వారి బస మనకెందుకు భయం.
చాగంటి వారి ప్రహసనం అయ్యప్ప దేవా లయం.
దాటితే రోడ్డుకిరువైపులా రెండు కాలేజిలు.
ఒకటి శస్త్రచికిత్స నేర్పేది
. రెండోది యంత్ర చికిత్స నేర్పేది.
రంగరాయ మెడికల్ కాలేజ్.
జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ .
రెండూ మన కాకినాడకి వరమే.
ఈ సముదాయలన్ని రాజు గారి వరం.

పిండాల చె రువు తెలుసు, కుళాయి చెరువు తెలుసు.
కులం పేరు తో చెరువు భోగం దాని చెరువు.
అదే బోట్ క్లబ్ గా నామధేయం మరింత అందం.
రంగుల బోట్లో జల విహారం.
సాయంత్రం వేళల్లో వాకింగ్.
నోట్లో ముర్రి మిక్చర్.
పేవ్ మెంట్ మీద అందాల విగ్రహాలు.
ఏమి చెప్పుదు కాకినాడ వాసుల అదృష్టం.

సాయంత్రం వేళల్లో సాగర తీర విహారం.
కాకినాడ వాసులందరికి అందరికీ వరం.
కాకినాడ అందమైన నగరం.
సుందరంగా ఉంచుదాం మనమందరం

# పేద విద్యార్థులకు ఉచిత అన్నదానం



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** మాజీ సాంకేతిక విధ్యాశాఖా మంత్రి స్వర్గీయ గుడివాడ గురునాధరావు 67 వ జయంతి వేడుకలను గాజువాకలో ఘనంగా నిర్వహించారు.. గాజువాక లో గల స్ఫూర్తి అనాథ ఆశ్రమంలో గురునాథరావు వీరాభిమాని , ఒక పార్లర్ యజమాని ఆశ్రమంలో ఉన్న చిన్నారులకు భోజనం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గురునాధరావు కుటుంబ సభ్యులు గుడివాడ లతీష్ ప్రసాద్ పాల్గొని, పిల్లల మధ్య కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురునాధరావు సేవలు మరువలేమన్నారు.

ఉత్తరాంధ్రలో మకుటంలేని మహారాజులా నాయకులు, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా గుర్తుండిపోయిన మహా నాయకుడు స్వర్గీయ గుడివాడ గురునాధరావు ని కొనియాడారు .

కార్యక్రమానికి పెదిరెడ్ల ప్రకాష్,రావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

(1) ప్రకటన నెం. WDS/29/Dis-assembling & cleaning/2022-23

పని పేరు: డీజిల్ లోకో షెడ్/విశాఖపట్నం వద్ద ఉపకరణములు డిస్-అసెంబ్లింగ్ & క్లీనింగ్ చేయుట ఒక సంవత్సర కాలం నిర్వర్తించుట.

సుమారు పని విలువ: ₹21,87,047/-, బయానా: ₹43,800/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹3,540/-, పని పూర్తి చేయు కాలం: 12 నెలలు(01సంవత్సరం)

(2) ప్రకటన నెం. WDS-29-Hazardious Waste Disposal-2022-24

పని పేరు: డీజిల్ లోకో షెడ్/విశాఖపట్నం యొక్క అపాయకరమైన (హజార్డస్) వ్యర్థాలను పారబోయుటను రెండు సంవత్సర కాలం నిర్వర్తించుట.

సుమారు పని విలువ: ₹12,12,316/-, బయానా: ₹24,300/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹2,360/-, పని పూర్తి చేయు కాలం: 24 నెలలు (02 సంవత్సరాలు).

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: (రెండు టెండర్లకు) 04.11.2022న 1500 గంటలకు

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి పద్దిన మార్పులు/సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 10 (పది) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.

డివిజనల్ మెకానికల్ ఇంజనీరు,(D)/ విశాఖపట్నం

PR-597/N/22-23


# ఆర్టీఐ దరఖాస్తుదారులతో మర్యాదగా ప్రవర్తించాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) దరఖాస్తుదారుల పట్ల అధికార యంత్రాంగం మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని జిల్లా రెవిన్యూ అధికారి (డీఆర్వో), ఆర్టీఐ చట్టం నోడలాఫీసర్ పి.వెంకటరమణ స్పష్టం చేశారు. రెవిన్యూ డివిజనల్ అధికారి సమావేశం హాలులో ఆర్టీఐ చట్టం 17వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం జరిగిన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం స్వచ్ఛందంగా వెల్లడిరచాల్సిన విధులు, బాధ్యతలు, సేవలు వెల్లడిరచు 17 అంశాల తాజా పరిచిన ఆర్టీఐ సెక్షన్ 4 (1) (బి) సమాచారాన్ని తక్షణం రూపొందించాలని, పీఐవో, ఏపీఐవో, అప్పిలేట్ అథారిటీ వివరాలు కలిగిన ఆర్టీఐ బోర్డును ప్రతి కార్యాలయం ముందు ప్రజలకు కనిపించేలా ప్రదర్శించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆర్టీఐ ఉత్తరప్రత్యుత్తరాల్లో ఆర్టీఐ లోగోను విధిగా వినియోగించాలన్నారు. పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీతనం కోసం ప్రతి నెల మూడవ శుక్రవారం అప్పీళ్లు పెండిరగ్ , ఆర్టీఐ దరఖాస్తుల పరిష్కారంపై సమీక్ష చేయనున్నామన్నారు. అందుకు అధికార యంత్రాంగం సంసిద్ధంగా ఉండాలని హితవు పలికారు. పీఐవోలు విధిగా ఆర్టీఐ రిజిష్టర్లు నిర్వహించాలన్నారు. నిర్దేశిత గడువుతో సంబంధం లేకుండా అందుబాటులో ఉన్న సమాచారాన్ని తక్షణం దరఖాస్తుదారులకు అందజేయాలని డీఆర్వో వెంకటరమణ తెలిపారు. ఏ సమాచారాన్ని ఇవ్వవచ్చు ... ఏ సమాచారం ఇవ్వకూడదు అన్న విషయాలపై అధికార యంత్రాంగం స్పష్టమైన అవగాహన పెంపొందించుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా ఆర్టీఐ చట్టం ప్రాధాన్యతలు గురించి ఆయన వివరించారు. సదస్సులో ఆర్టీఐ చట్టం ఉద్యమకర్త కాండ్రేగుల వెంకటరమణ మాట్లాడుతూ కారణాలేమైనప్పటికీ పీఐవోలు దరఖాస్తుదారులు కోరుతున్న సమాచారాన్ని సకాలంలో ఇవ్వకపోతుండడం వల్ల అప్పీళ్ల సంఖ్య పేరుకుపోతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో దరఖాస్తుదారు కోరిన సమాచారం ఏ ఉద్యోగి వద్ద ఉందో ఆ ఉద్యోగినే ఆర్టీఐ చట్టం సెక్షన్ 5 (4), 5 (5)లను అనుసరించి పీఐవోగా నియమించాలని దీనివల్ల సత్వరం సమాచార పంపిణీ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అనకాపల్లి తహశీల్దార్ వై.శ్రీరామమూర్తి (బుజ్జి), డివిజన్ పరిధిలోని వివిధ ప్రభుత్వ శాఖల ఆర్టీఐ పీఐవోలు, ఆర్టీఐ ఉద్యమకర్త మారిశెట్టి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అండర్ 14 టెన్నీస్ బాల్ పోటీల్లో భీమిలి కేజీబివికి మూడవ స్థానం




**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** నెల్లూరు జిల్లాలో ఈనెల 8,9 తేదీలలో రాష్ట్ర స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 14 బాలికల క్రికెట్ పోటీల్లో పాల్గొన్న భీమిలి కేజీబివి పాఠశాలకు మూడవ స్థానం వచ్చిందని పాఠశాల ప్రిన్సిపాల్ గంగా కుమారి తెలియజేసారు. సింహపురి స్పోర్ట్స్ ఫౌండేషన్ సహకారంతో ఈ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో భీమిలి కేజీబివి నుండి టి. ఎమ్. ఎస్. ప్రవల్లిక, ఎన్. శిరీష, బి. ప్రవల్లిక, కె. నవ్య, బి. జ్యోష్ణ, ఎన్. సోనియా పాల్గొన్నారు. గెలుపొందిన వారికి నెల్లూరు జిల్లాలో రాష్ట్ర టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి ఆర్. డి. ప్రసాద్ చేతులమీదుగా ట్రోఫీని అందచేయడమైనది. డిసెంబర్ లో జమ్మూ కాశ్మీర్ లో జరుగు జాతీయస్థాయి పోటీలకు టి. ఎమ్. ఎస్. ప్రవల్లిక ఎంపికయినట్లు ప్రిన్సిపాల్ తెలియజేసారు. ఈ సందర్భంగా పాఠశాల నుండి ప్రాతినిధ్యం వహించిన పిఈటి వై. లక్ష్మి ని మరియు విజేతలను ప్రిన్సిపాల్ గంగా కుమారి మరియు సిబ్బంది అభినందించారు.

# జీవీఎంసీ పాఠశాలలో బాలికా దినోత్సవం వేడుకలు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** ఒకటవ వార్డు,జి వి ఎం సి ప్రాథమిక పాఠశాల,బంగ్లామెట్ట నందు హెచ్. ఎం .రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో బాలికా దినోత్సవ వేడుకలు నిర్వహించారు.." ఆడ పిల్లలను బతకనిద్దాం ... బాగా చదివించి ఎదగ నిద్దాం ". అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. దేశ భవిష్యత్ కి ఆడ పిల్లలు ఆశా కిరణాలనీ ,వారిని స్వేచ్ఛ గా ఉండనివ్వాలని ప్రధానో పాధ్యాయులు రెడ్డి పల్లి అప్పలరాజు తెలియజేశారు. సచవాలయం ఏ. న్ ఎం ఎస్.హేమలత గారు మాట్లాడుతూ ప్రతి పాఠశాల లో ఎటువంటి అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ మాదాబతుల స్వాతి , ఉపాధ్యాయులు నరహరి శెట్టి రమేష్ , బుగత మల్లిక ,పేరెంట్స్ కమిటీ చైర్మన్ మానసా దేవి పాల్గొన్నారు.

# రైతులను ఆదుకుంటాం



**పార్వతీపురం/పాచిపెంట, (విశాఖ సమాచారమ్):** వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు గిరిజన సంక్షేమ శాఖా మంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. పాచిపెంట మండలంలో పత్తి, మొక్క జొన్న పంట నష్టాలను మంగళ వారం ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర పరిశీలించారు. రైతులకు జరిగిన నష్టం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. బుధ వారం నుండి వ్యవసాయ, రెవిన్యూ శాఖల అధికారులు క్షేత్ర స్థాయి పర్యటన చేయాలని ఆదేశించారు. జిల్లాలో విస్తారంగా కురిసిన వర్షాలకు నష్టపోయిన మొక్కజొన్న, పత్తి పంటలను పరిశీలించారు. వరద తాకిడికి మునిగి పోయిన పంట పొలాలను సందర్శించారు. క్షేత్ర స్థాయి పర్యటన చేసి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. రైతులతో మాట్లాడుతూ అధైర్య పడనవసరం లేదని అండగా రైతు బాంధవుడు జగన్మోహన్ రెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్నారని చెప్పారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతులకు భరోసాగా ఉంటుందని తెలిపారు. మొక్కజొన్న, ప్రత్తి రైతులు అధికంగా నష్టపోయారని పేర్కొన్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని ఆయన చెప్పారు. పాచిపెంట మండలంలో ఈ ఏడాది మొక్క జొన్న పంటను అధికంగా వేశారని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ప్రభుత్వం రైతులకు పెట్టుబడి రాయితీలు కల్పించడం జరుగుతుందని ఆయన వివరించారు. అనంతరం మండలంలోని పద్మాపురం పంచాయతీ పిండ్రంగివలస గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పాల్గొన్నారు. గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించారు. ప్రతి కుటుంబానికి అందిన ప్రయోజనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాచిపెంట మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గిడుగుంఅజ్జాడ వారి స్నేహానుబంధం



"ఒకసారి నా హరికథ ఎలా ఉంటుందో వచ్చి విను రామ్మూర్తీ" అని అన్నారుట హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణ దాసు. గిడుగు వారు విజయనగరం వచ్చిన ఒకానొక కార్య సందర్భంలో.

"నాకు బ్రహ్మచెముడు కదా" అన్నారుట పంతులు గారు.

"మరేం బెంగ లేదు నీకు వినపడేటట్టు నేను చెప్పగలనులే" అని బదులిచ్చారుట దాసు గారు.

దాసు గారి ప్రతిభాపాటవాలు బాగా తెలిసినా, ఆయన చెప్పే హరికథా భాగోతంలో ద్వంద్వార్థాలకి చోటు ఉంటుందనీ అదే ప్రజారంజకానికి మత్తుకలిగించే మధుర పానీయంగా శ్రోతలకి అందించీ ఖ్యాతి గడిస్తున్నారనీ, ఎవరో గిడుగు వారి చెవులకు అందజేస్తే, ఎక్కడో రవ్వంత అయిష్టత తన సహపాఠిపై పెంచుకున్నారు. రామమూర్తి పంతులు గారు అది నమ్మినట్లు దాసు గారి చెవిన పడింది. కాదు వార్తాహరులు చేరవేసేరు అని చెప్పుకోవాలి.

సవర భాష నిఘంటువు రాస్తున్న రోజుల్లో, గిడుగు రామ మూర్తి పంతులు గారు దీర్ఘకాలిక మన్యపు జ్వరంతో బాధ పడడం, వాడిన క్వినైన్ మందుల కారణంగా వారికి బ్రహ్మచెముడు (హార్డ్ హియరింగ్) ఏర్పడింది. అయినా ఆయన పట్టుకున్న ఉత్తిష్ట కార్యం నెరవేర్చి తీరాలన్న పట్టుదల ఆయన విజయ సాధనకు బాట చూపింది.

వారు పర్లాకిమిడి 1880-81 లో పయనం అయిన తరువాత కూడా, వారి సహపాఠీలు, శ్రీ ఆదిభట్ల, శ్రీ గురజాడ, శ్రీ బుర్రా పార్వతీశం గార్ల గురించి సాపేక్షమైన సమాచారములు, బాగోగులు, విజయనగరం సాంఘిక కార్యకలాపాలూ, సమాజ పరంగా వారల అభివృద్ధి తెలుసు కుంటూ వారితో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుతూ ఉండేవారుట.

మైకులూ, స్పీకర్లు, పెద్ద పెద్ద సౌండ్ బాక్స్ లు అంతగా లభ్యం కాని రోజులు అవి. ఆ రాత్రి దేవదుందుభులు మ్రోగేటట్టు అజ్జాడ వారు గళం విప్పేసరికి, రసవత్తరంగా సాగిన ఆ హరికథా గానానికి ముగ్ధుడైన గిడుగు గారికి మహదానందం కలిగి కంటినుండీ ఆనంద భాష్పాలు జల జలా రాలడం, సదాభిప్రాయ భావనలతో మెచ్చుకుంటూ ఆలింగనాలూ అన్నీ ఆ ఇద్దరి మిత్రుల మధ్య జరగడం తో ఆ రోజు రాత్రి వారి వారి బసలకు దారి తీసేరుట.

అలా ఉండేవి వారి మధ్య అనుబంధపు విలువలు.

# సమగ్ర సర్వేతో భూ వివాదాలు పరిష్కారం



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** జగనన్న భూరక్ష భూ హక్కులు పథకం అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ సర్వేతో భూ వివాదాలు పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ సుమీత్ కుమార్ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో తాహాశీల్దారులు, మండల సర్వేయర్లు, గ్రామ సచివాలయం సర్వేయర్లతో భూ రీ సర్వేపై మంగళవారం సమావేశం నిర్వహించారు. సమగ్రమైన రీ సర్వేపై స్పష్టమైన ఆదేశాలను అధికారులకు జారీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూములు సర్వే చేయవలసిన బాధ్యత రెవెన్యూ అధికారులపైనే ఉందన్నారు. సమగ్ర సర్వేలో చేపట్టాల్సిన కీలక వివరాలను ఆయన వివరించారు. అందరూ సమన్వయంతో పనిచేసి వివాదాలకు తావులేకుండా పగడ్బందీగా రీ సర్వే చేయాలన్నారు. రీ సర్వే పూర్తి చేసిన అనంతరం జగనన్న భూ రక్ష భూ హక్కుల పథకం కింద శాశ్వత పట్టాలు పంపిణీ చేస్తామని చెప్పారు. హక్కుదారులందరికి పూర్తి స్థాయిలో హక్కులు కల్పించే దిశగా చర్యలు చేపడతామని అన్నారు. భూముల విస్తీర్ణంలో తేడాలు లేకుండా అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో రీ సర్వే చేసి గ్రామ హద్దులను, రైతుల భూములకు హద్దులు నిర్ణయించాలని సూచించారు. త్వరిత గతిన రీ సర్వే చేయడానికి సమగ్రమైన కారణ ప్రణాళిక రూపొందించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సర్వే బృందాలు, రెవెన్యూ అధికారులు ముందుగా గ్రామ సభలు నిర్వహించాలన్నారు

గ్రామస్తులు, రైతులు సహకారంతో రీ సర్వే చేపట్టాలని చెప్పారు

తాహాశీల్దారులు, మండల సర్వేయర్లు 8 సర్వేపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. రైతులకు శాశ్వత పట్టా ఉంటే ప్రభుత్వ పథకాలు పొందడానికి అవకాశం ఉంటుందన్నారు. సర్వేలో అలసత్వం ప్రదర్శిస్తే ఉపేక్షించమని పేర్కొన్నారు. ప్రతీ గ్రామంలో శత శాతం సర్వే పూర్తి చేయాలన్నారు. సర్వే బృందాలకు గిరిజన రైతులు సహకారం అందించాలని సూచించారు. సివిల్ వివాదాలు ఉంటే భూముల మ్యుటేషన్ చేయ కూడదన్నారు.

జాయింట్ కలెక్టర్ జె. శివ శ్రీనివాసు మాట్లాడుతూ 2969 గ్రామాల్లో సర్వే జరుగుతోందన్నారు. సర్వే బృందాలు సమయ పాలన పాటించాలని అన్నారు. గ్రామాలకు ముందుగా సమాచారం అందించాలన్నారు. రైతు ప్రయోజనాలే లక్ష్యంగా రీ సర్వే జరగాలన్నారు.

ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ వి. అభిషేక్, డి ఆర్ ఓ బలివాడ దయానిధి, డి ఎఫ్ ఓ వినోద్ కుమార్ ఎడి సర్వే వై. మోహన రావు, సర్వే ఏజెన్సీ సభ్యులు, 11 మండలాల తాహాశీల్దారులు, మండల సర్వేయర్లు, గ్రామ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో రాష్ట్రంలోని బియ్యం కార్డుదాలందరికీ పోషక బియ్యం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి అన్ని జిల్లాల్లో రేషన్ కార్డుదారులందరికీ బలవర్ధకమైన ఫోర్టిఫైడ్ (పోషక) బియ్యాన్ని పంపిణీ చేస్తామని రాష్ట్ర ఆహార కమిషన్ ఛైర్మన్ చిత్తా విజయ్ ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ప్రస్తుతం ప్రయోగాత్మకంగా కొన్ని జిల్లాల్లో పోషక బియ్యం సరఫరా అవుతున్నాయన్నారు. దశలవారీగా మిగిలిన జిల్లాలకు విస్తరిస్తామన్నారు. శ్రీ గౌరీ గ్రంథాలయాన్ని సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలు, జగనన్న గోరుముద్ద (ఎం.డి.ఎం.) పథకం స్కూళ్లకు నిత్యావసర సరుకులు ఈ నెల నుంచి మొబైల్ వాహనాలు (ఎండియు) ద్వారా చేరుతాయన్నారు. గతంలో రేషన్ డిపోల నుంచి సరుకులు సరఫరా అయ్యేవని, తాజా విధానం వల్ల సరుకులు పక్కతోవపట్టవన్నారు. లక్షిత ప్రజా పంపిణీ వ్యవస్థ సరుకుల పంపిణీ, పిల్లలకు పౌష్టికాహారం, పౌరసరఫరాల పర్యవేక్షణ, మధ్యాహ్న భోజన పథకం, మాతా శిశు సంక్షేమం, పీఎం మాతృవందన యోజన పథకం అమలులో లోపాలుంటే టోల్ ఫ్రీ నెంబర్ 155235, వాట్సప్ నెం. 9490551117 నెంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. ఆకలితో అలమటిస్తున్న పేదలకు ప్రభుత్వం ఆహార భద్రత హక్కును కల్పించిందన్నారు. రేషన్ అందకపోతే కార్డుదారులకు భత్యం అందజేస్తామన్నారు. ఏపీ రాష్ట్ర లక్షిత ప్రజా పంపిణీ వ్యవస్థ (నియంత్రణ) ఉత్తర్వు నియమావళి 4 (సి) (8) ప్రకారం సరుకులకు అధికమొత్తం వసూలు, డబ్బాలు, రాళ్ల మొదలగు కృత్రిమ తూనిక వస్తువులు వినియోగించు రేషన్ డీలర్లు, ఎండియు నిర్వహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అల్పాదాయ కుటుంబాలకు మేలు రకం, నాణ్యమైన ఆహార దినుసులు ఖచ్చితమైన పరిమాణంలో లబ్ధిదారులకు సరఫరా చేయడమే లక్ష్యంగా ఆహార కమిషన్ సేవలందిస్తుందని విజయ్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఆహార కమిషన్ లక్ష్యాలు, సేవలు, జాతీయ ఆహార భద్రత చట్టం ప్రాధాన్యత, పౌరసరఫరాల శాఖ సేవలుపై అన్ని వర్గాల సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు అవగాహన కల్పించనున్నామన్నారు. రాష్ట్రంలోని 19 జిల్లాల్లో 314 తనిఖీలు ఇంత వరకు నిర్వహించామన్నారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి మిగిలిన జిల్లాల్లో కూడా పర్యటిస్తామన్నారు. పేదల ఆహార భద్రత హక్కుల రక్షణ కోసం నిరంతరం ఆహార కమిషన్ పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర లక్షిత ప్రజా పంపిణీ వ్యవస్థ (నియంత్రణ) ఉత్తర్వు నియమావళి 19 (జి) ప్రకారం ప్రజా పంపిణీ సరుకులను లబ్ధిదారులు దుర్వినియోగం చేయరాదని చెప్పారు.

**శ్రీ గౌరీ గ్రంథాలయానికి రూ. లక్ష విరాళం :** 80 ఏళ్లగా నిరుద్యోగులు, యువతకు సాంకేతిక, వృత్తి నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను ఉచితంగా నిర్వహిస్తూ శ్రీ గౌరీ గ్రంథాలయం రాష్ట్రంలోనే ఆదర్శప్రాయంగా నిలిచిందని పేర్కొంటూ గ్రంథాలయ అభివృద్ధికి రాష్ట్ర ఆహార కమిషన్ ఛైర్మన్ చిత్తా విజయ్ ప్రతాప్‌రెడ్డి రూ.లక్ష విరాళం ప్రకటించారు. గ్రంథాలయాలకు ఆదరణ తగ్గలేదనడానికి నిదర్శనం శ్రీ గౌరీ గ్రంథాలయమేనని, అందుకు కార్యవర్గం చేస్తున్న కృషి అమోఘమని ఆయన అభినందించారు.

**ఘనంగా సత్కారం :** అనంతరం ఆహార కమిషన్ ఛైర్మన్ చిత్తా విజయ్ ప్రతాప్‌రెడ్డిను గ్రంథాలయం కార్యవర్గం, మహిళా సంఘాలు పూలమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశాయి. కార్యక్రమంలో శ్రీ గౌరీ గ్రంథాలయ అధ్యక్షుడు డి.నూకఅప్పారావు, కార్యదర్శి కాంద్రేగుల వెంకటరమణ, కాంద్రేగుల సత్యనారాయణ (ఎస్.ఎఫ్.ఐ.), మళ్ల బాపునాయుడు, బొడ్డేడ జగ్గఅప్పారావు, కాంద్రేగుల జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ కార్యదర్శులకు ప్రతీరోజూ ఫీల్డ్ విజిట్ తప్పనిసరి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో వార్డు సచివాలయ కార్యదర్శులు ప్రతీ రోజూ ఫీల్డ్ విజిట్ చేయాలని జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు ఆదేశించారు. మంగళవారం ఆయన జివిఎంసి ఉన్నతాధికారులతో టెలీకాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ వార్డులో ప్రతీ సమస్యలు సచివాలయ కార్యదర్శులందరుకూ తెలిసివుండాలని, వార్డు ఎడ్మిన్ తో సహా ప్రతీ రోజూ వారి పరిధిలోని ప్రతీ వీధిని పరిశీలించ ప్రజా సమస్యల్ని తెలుసుకునేవిధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఒక్కొక్క విభాగాధిపతులతో మాట్లాడుతూ మీ పరిధిలో వున్నా వార్డు సచివాలయ కార్యదర్శులు సమయపాలన సరిగా పాటించడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని, వారు ప్రతీ రోజూ ఉదయం 8 గంటలకే ఫీల్డ్ లో వుండాలని, వారి పర్యవేక్షణ సంబంధిత పై అధికారులు చూడాలని, వార్డు ఎడ్మిన్ వద్ద మూమెంట్ రిజిస్టర్లో వారు ఏ ప్రాంతం సందర్శించారు, ఆ ప్రాంతంలోని సమస్యలు, ప్రతీ విషయం డైరీలోని వ్రాయాలని, "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యకమంనకు కార్యదర్శులు హాజరు అవ్వాలని ముఖ్యంగా త్రాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలు లాంటి ప్రధాన సమస్యలు పరిష్కరించాలని స్పందన లో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ఈ టెలీకాన్ఫరెన్స్ లో ఉన్నతాధికారులు, జోనల్ కమిషనర్లు, రెవెన్యూ ఆఫీసర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి ,గుడివాడ గురునాధరావు 67వ జయంతి వేడుకలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం ఎల్ఐసి జంక్షన్ వద్ద ఉన్న గుడివాడ గురునాధరావు విగ్రహం కి పూల మాలలు వేసి వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణి కుమారి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, రాష్ట్ర పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు , వాణిజ్యం, సమాచార సాంకేతిక శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జీవిఎంసి మేయర్, డిప్యూటీ మేయర్, సమన్వయ కర్తలు , మాజీ శాసన సభ్యులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు,జి.వి.ఎం.సి కార్పొరేటర్ల, మహిళా నాయకులు, సీనియర్ వైఎస్ఆర్ సిపి నాయకుల, ప్రజా ప్రతినిధుల పార్టీల ముఖ్య నేతల తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రీ విద్యా పరిషత్ అర్బన్ హెల్త్ సెంటర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గాయత్రీ విద్యా పరిషత్ అర్బన్ హెల్త్ సెంటర్, పెదవాల్తేర్, విశాఖ కంటి ఆసుపత్రి ఎదురుగా, ప్రాంగణంలో రోటరీ డయాగ్నిస్టిక్ సెంటర్ ను ఏర్పాటు చేయడానికి మరియు నిర్వహించడానికి గాయత్రీ విద్యా పరిషత్ మెడికల్ కాలేజ్ మరియు రోటరీ క్లబ్ విశాఖ పోర్ట్ సిటీ ఛారిటబుల్ ట్రస్ట్ మధ్య ఎం ఓ యు కుదిరింది. గాయత్రీ విద్యా పరిషత్ ఛారిటబుల్ ఎడ్యుకేషనల్ సొసైటి కార్యదర్శి పి.సోమరాజు మరియు రోటరీ విశాఖ పోర్టు సిటి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, పూర్వ రోటరీ జిల్లా -3020 గవర్నర్ రోటేరియన్ జి విశ్వనాథ్ ఒప్పందం జరుపుకున్నారు. రోటరీ క్లబ్ విశాఖ ప్రెసిడెంట్ రోటేరియన్ యు.ఎస్.శర్మ, కోశాధికారి కె.కళాధరరాజు, మాజీ అధ్యక్షుడు రోటేరియన్ డి. వి. వర్మ, రోటరీ డయాగ్నోస్టిక్ సెంటర్ కార్యదర్శి రోటేరియన్ డా.ఎల్.చంద్ర శేఖర్, గాయత్రీ విద్యా పరిషత్ డైరెక్టర్ ప్రొ.వి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నామమాత్రపు ఛార్జీలతో నిరుపేదలకు డయాగ్నస్టిక్ సేవలను నిబద్ధతతో అందించడానికి ఈ రెండు సంస్థలు అంగీకరించాయి. రోటరీ క్లబ్ విశాఖ పోర్ట్ సిటీ ఛారిటబుల్ ట్రస్ట్ 25 లక్షలు ఖర్చుతో రోటరీ డయాగ్నోస్టిక్ సెంటర్ ను త్వరలో ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నామని జి.విశ్వనాద్ అన్నారు.




VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.